శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**కోవూరు, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానంకు సంబంధించి లడ్డు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రసంగించిన కారణాలను దృష్టిలో పెట్టుకుని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు శనివారం కోవూరులోని లక్ష్మీనగర్‌లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నిరంజన్‌బాబురెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, పడుగుపాడు సొసైటీ మాజీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ సుబ్బారెడ్డి, ఆంధ్రప్రదేశ్ పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ విజయకుమార్, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, పార్టీ నాయకులు గాజుల మల్లికార్జునరావు, వంసతకుమార్‌రెడ్డి, వీరారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, శివకుమార్‌రెడ్డి, విజయసేనారెడ్డి, చిరంజీవి, రవికుమార్, అచ్యుత్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, జగదీష్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు.

## గృహ లబ్ధిదారులకు అవగాహన కల్పించండి



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మణ సంస్థ ఆధ్వర్యంలో నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో నిర్మించిన గృహాలను అబ్దిదారులకు అందించేందుకు అవసరమైన చర్యలు వేగవంతం చేసి, అబ్దిదారులు గృహాలను స్వంతం చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలని కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. స్థానిక వెంకటేశ్వరపురం లే ఈవుట్ లో లబ్దిదారులతో అవగాహనా సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మెప్మా విభాగం ద్వారా రుణాలను సులభతరంగా అందుకునేలా లబ్దిదారులకు అవగాహన కల్పించామని తెలిపారు. లబ్దిదారులు తమ గృహాలను నిర్మంచుకోవడంలో ఉన్న ఇబ్బందులను గుర్తించామని తెలిపారు. గృహ నిర్మాణాల పూర్యయ్యేందుకు అవసరమైన అన్ని సహకారాలను అందించనున్నామని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏ.ఈ మధుసూదన్ రావు, ఇంచార్జి డి.ఈ.ఈ మనోజ్ కుమార్, మెప్మా సి.ఎం.ఎమ్ పెంచలయ్య, నగర పాలక సంస్థ అధికారుల పాల్గొన్నారు.

## పోలీస్ క్వార్టర్స్‌ను పరిశీలించిన ఎస్పి



**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** స్థానిక మూలాపేటలోని పోలీస్ క్వార్టర్స్‌ను జిల్లా ఎస్పి కృష్ణకాంత్ శనివారం పరిశీలించి, పోలీసు కుటుంబాలతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీసు కుటుంబాలు విన్నవించిన సమస్యలను తెలుసుకుని, స్వయంగా ఆయా ప్రదేశాలను పరిశీలించి, పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని మొక్కలు నాటి పచ్చదనం పెంచాలని, పరిసర ప్రాంతాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, నిత్య జీవితంలో పరిశుభ్రతను ఒక భాగంగా చేసుకోవాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత, పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువతలో చైతన్య కలిగించాలన్నారు. మనం వేసే చెత్త మనకే కాక ఇతరులకు కూడా అనారోగ్యాన్ని కలిగిస్తున్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని సూచించారు. మన చుట్టూ ఉన్న ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ, కాలుష్యాన్ని నిరోధించగలిగితే చాలా వరకు రోగాలను తగ్గించవచ్చున్నారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు స్టేషన్‌లో కూడా పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పోలీసు స్టేషన్‌లోనే కాకుండా ఆయా పరిసరాలలో శుభ్రపరిచే కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్పితో పాటు అడిషనల్ ఎస్పి (అడ్మిన్) సిహెచ్ సౌజన్య, అడిషనల్ ఎస్‌పి (ఏఆర్) శ్రీనివాసరావు, టౌన్ డిఎస్‌పి శ్రీనివాస రెడ్డి, ఏఆర్‌డిఎస్పి వెంకటేశ్వర రావు, ఆర్‌ఐలు హరిబాబు, రాజారావు, అంకమరావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే లడ్డు ప్రసాదంపై అసత్య ప్రచారం



**కందుకూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన రాజకీయ లబ్ధి కోసమే పవిత్రమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి లడ్డు ప్రసాదంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని కందుకూరు వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. శనివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ ఆధ్వర్యంలో స్కంధపురి జనార్ధన్ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ తిరుమల పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను, వెంకటేశ్వరస్వామి వైభవాన్ని, టీటీడీ పేరు ప్రఖ్యాతలను, వెంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను, రాజకీయ దుర్బుద్ధితో కావాలని అబద్దాలాడి జంతువుల కొవ్వుతో కల్తీ జరగనిది జరిగినట్టుగా ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా, అసత్య ప్రచారంతో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు తిరుమలను, తిరుమల లడ్డూను వెంకటేశ్వరస్వామి విశిష్టతను అపవిత్రం చేసినందుకు, చంద్రబాబు చేసిన ఈ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు పూజలు నిర్వహిస్తున్నామని అన్నారు. పట్టణ రూరల్ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్మశానాలు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి



**సైదాపురం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** మండల పరిధిలోని మరలపూడి గ్రామంలో ఉన్న మూడు స్మశానాలను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మరలపూడి టీడీపీ నాయకులు వరదబండి వెంకటేశ్వర్లురెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, గ్రామస్తులు తహశీల్దార్ ప్రవీన్‌కుమార్‌కు శనివారం ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గ్రామంలోని కొంత మంది వ్యక్తులు స్మశానాలను కూడా వదలకుండా ఉన్నారని, ఈ విషయమై అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా కనీసం పట్టించుకోవడం లేదని, ఇప్పుడైనా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదే విధంగా గ్రామానికి కేటాయించిన ప్రజా వేదిక కూడా ఆక్రమణలో ఉందని వారు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజా పరిషత్‌కార్యాలయంలో ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్‌ను కలిసి మర్లపూడిగ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు ప్రారంభించాలని వారు కోరారు.

## ఇసుక మాఫియా ను అడ్డుకొని అధికారులు



**ఉదయగిరి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని తిరుమలపురం మసీదు పల్లి ప్రాంతాల నుండి జెసిబిల సహాయంతో వాగుల నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం ప్రజలను ఉస్మాయానికి గురిచేస్తుంది. ప్రతి రోజు పదుల సంఖ్యలో ట్రాక్టర్లు తిరుమలాపురం నుండి ఉదయగిరికి సరఫరా చేసి వేల రూపాయలకు అక్రమంగా అమ్ముకుంటున్న సంబంధిత శాఖ చూసి చూడనట్లు ఉండడం ఆశ్చర్యం కలిదగిస్తుందని ఆ గ్రామ ప్రజలు అంటున్నారు. వాగులో ఇసుక మేట్లను తొలగిస్తే రాబోయే రోజుల్లో నీటి నిలువ లేక పండలు నాశనం అయిపోతాయని భూగర్భ జలాలు అడుగంటిపోయి పర్యావరణ పరిస్థితి చేయి దాటి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇసుక మాఫియా మీద కఠిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## నా ఎన్నో ఏళ్ల కల నెరవేరింది



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** రూరల్ నియోజకవర్గంలో 75 కోట్ల రూపాయిలతో శరవేగంగా సాగుతున్న బుజబుజ నెల్లూరు కనుపర్తిపాడు జంక్షన్‌ల వద్ద ప్లై ఓవర్‌ల పనులు నెలలో సర్వీస్ రోడ్లు పూర్తి. మరో ఏడాదిలో అందుబాటులోకి రానున్న ప్లై ఓవర్‌లు, నెల్లూరు నేషనల్ హైవే నందు 75 కోట్ల రూపాయిల నిధులతో నిర్మిస్తున్న బైపాస్ ప్లై ఓవర్ బ్రిడ్జిలు, సర్వీస్ రోడ్ల పనులను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరిశీలించారు. తాను 2014లో మొట్టమొదటిసారిగా నెల్లూరు రూరల్ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత నెల్లూరు రూరల్ హైవేలో బుజబుజ నెల్లూరు, కనుపర్తిపాడు మెడికవర్ హాస్పిటల్ జంక్షన్‌ల వద్ద ప్లై ఓవర్ లేదా అండర్ పాస్‌ల నిర్మాణాలు అత్యంత అవసరమని 2014లో ప్రయత్నాలు ప్రారంభించానన్నారు. ఆ నాటి కేంద్ర మంత్రి ముప్పవరపు వెంకయ్య నాయుడు సహాయ సహకారాలతో అడుగులు పడ్డాయి. రెండవ సారి ఎమ్మెల్యేగా గెలిచాక పనులు కార్యరూపం దాల్చాయి. దురదృష్టవశాత్తు మెడికవర్ వద్ద మంజూరు కాలేదు. బుజబుజ నెల్లూరు, కనుపర్తిపాడు జంక్షన్‌ల వద్ద 75 కోట్లతో ప్లై ఓవర్, సర్వీస్ రోడ్లు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వంలో ఈ పనులు మంజూరైనా, నేను అధికార పార్టీ నుండి దూరంగా జరిగాక ఈ పనులు వేగవంతంగా సాగలేదు. ఆగిపోయాయి. రాష్ట్ర ప్రజలందరి ఆశీస్సులతో నారా చంద్రబాబు నాయుడు, తాను నెల్లూరు రూరల్ ప్రజల ఆశీస్సులతో మూడవ సారి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా గెలిచాను. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవతో యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని తెలిపారు. మరో నెలలో సర్వీస్ రోడ్లు పూర్తి అవుతాయి. బుజబుజ నెల్లూరు, కనుపర్తిపాడు జంక్షన్‌ల వద్ద ఒక్క సంవత్సరంలో ప్లై ఓవర్, అండర్ పాస్‌ల పనులు పూర్తి అయ్యి ప్రజలకు అందుబాటులోకి వస్తాయి, అలాగే మెడికవర్, సుందరయ్య కాలనీ, ఎన్టీఆర్ నగర్, రాజుపాలెం జంక్షన్‌ల వద్ద కూడా ప్లై ఓవర్, అండర్ పాస్‌ల నిర్మాణం కోసం స్థానిక శాసన సభ్యుడిగా నా శక్తివంచన లేకుండా కృషి చేస్తా అన్నారు.

## వరుస చోరీ కేసుల్లో ముద్దాయిల అరెస్టు



**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** చెడు వ్యసనాలకు అలవాటు పడిన ముగ్గురు పాత నేరస్తులు ఒక ముఠాగా ఏర్పడి నెల్లూరు నగరంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో వరుస చోరీలకు పాల్పడుతున్నారు. నెల్లూరు నగరంతో పాటు రూరల్ పరిధిలో తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు ఘరానా దొంగలను వేదాయపాలెం సిఐ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో అరెస్టు చేశారు. ముద్దాయిల వద్ద నుండి రూ. 5,01,000 విలువ చేసే బంగారం, వెండి ఆభరణాలు, ఒక ఎల్‌ఈడి టీవీని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి వేదాయపాలెం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర డిఎస్పి శ్రీనివాసులు రెడ్డి వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు బుచ్చిరెడ్డిపాలెం మండలం రెడ్డి పాలెంలో నివాసం ఉంటున్న మూర్తి నవీన్, జనార్దన్ రెడ్డి కాలనీకి చెందిన అరవ సుబ్రమణ్యం అలియాస్ సుబ్బు, వెంకటేశ్వర పురం మసీదు వీధికి చెందిన షేక్ అబ్దుల్ లతీఫ్ అలియాస్ బ్రిడ్జి భాషలు ముగ్గురు పాత నేరస్తులు. వీరిపై పలు పోలీసు స్టేషన్‌లో పరిధిలో కేసులు ఉన్నాయి. చెడు వ్యసనాలకు బానిసలైన ముగ్గురు కలిసి ఒక ముఠాగా ఏర్పడి నెల్లూరు నగరంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో నేరాలకు పాల్పడుతుండేవారు. ప్రతిరోజు ఒకే చోట మద్యం సేవిస్తూ మాట్లాడుకునే క్రమంలో తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ రాత్రి పూట దొంగతనాలు చేసే వారు. జిల్లాలో జరుగుతున్న దొంగతనాలపై దృష్టి సారించిన జిల్లా ఎస్పి కృష్ణకాంత్ ఆదేశాలతో నగర డిఎస్పి శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షణలో వేదయపాలెం సిఐ కిషోర్ కుమార్ అతని బృందం ఈ ముఠా కదలికలపై దృష్టి పెట్టారు. ఇటీవల న్యూ జర్నలిస్ట్ కాలనీలో జరిగిన చోరీ లోనూ ఈ ముగ్గురి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో స్థానిక పదారుపల్లి సమీపంలో జాతీయ రహదారిపై పారిపోయేందుకు సిద్ధంగా ఉన్న ముగ్గురు ముద్దాయిలను పట్టుకుని వారి వద్ద నుండి చోరి సొత్తు స్వాధీనం చేసుకున్నారు. దొంగల వద్ద నుంచి చోరి సొత్తును స్వాధీనం చేసుకోవడంతో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని డిఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో వేదాయపాలెం సిఐ కిషోర్ కుమార్, ఎస్ఐ వెంకట్రావు, ఏఎస్ఐ ప్రసాద్, సుబ్బారావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాలను బేకాతరు చేస్తున్న ఉపాధి హామీ ఉద్యోగులు



**ఉదయగిరి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని 17 పంచాయతీలకు సంబంధించి ఉపాధి హామీ పనుల మీద ఈ మధ్యకాలంలో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ మండల కార్యాలయంలో స్త్రీ శక్తి భవన్లో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ వాళ్ళకు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంతో విలువైన సూచనలు చేసి సనితీరును మార్చుకొని ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉపాధి హామీ పనుల దినాలను పెంచి ప్రజలకు ఉపయోగకరంగా ఉండేటట్లు చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండయ్య పాలెం కిష్టం పల్లి వెంగళరావు నగర్ గండిపాలెం ఫీల్డ్ అసిస్టెంట్లను నిలబెట్టి వారి పనితీరు బాగాలేదని పనితీరు మార్చుకొని పనులు చేసే పక్షంలో కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. కానీ సాక్షాత్తు జిల్లా కలెక్టర్ చెప్పిన మాటలను సైతం పెడచెవిన బెట్టి గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేయకుండా ఉండడం ప్రజలను విస్మయానికి గురిచేస్తుంది. కొన్ని చోట ఉపాధి హామీ పనులలో కొంతమంది చేతనే పని చేయించి మిగితా వారిని చెట్ల కింద కూర్చోబెట్టి మరి వారికి అటెండెన్స్ చేస్తున్నారని అపవాదు ఉన్నది. ఉపాధి హామీ పనులను సక్రమంగా నిర్వహించాల్సిన ఫీల్డ్ అసిస్టెంట్ కొత్తగా ఎన్నుకోవడం వారికి తగిన శిక్షణ లేకపోవడంతో పని మీద అవగాహన లేక ఎలాంటి పనులు ఉపాధి హామీ పనులు ద్వారా చేయించాలో తెలియని అయోమయ స్థితిలో ఉండి అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగి చేస్తున్నారని పలు ఆరోపిస్తున్నారు. మండల స్థాయి అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లకు తగిన శిక్షణ ఇచ్చి ప్రతి ఒక్కరికి వందరోజుల పని దినాన్ని కల్పించి ప్రజలకు ఉపాధి కల్పించాలని వారు కోరుతున్నారు.

## విజయవంతంగా నారాయణలో అరుదైన శస్త్ర చికిత్స



**నెల్లూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త-వైద్యం** తీవ్రమైన తలనొప్పి, ముక్కు నుంచి నీరుగారుడం, గాలి తీసుకోలేక పోవడం లాంటి లక్షణాలతో బాధ పడుతున్న ఓ వ్యక్తికి ఆరోగ్యశ్రీ ద్వారా రూపాయి ఖర్చు లేకుండా అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించామని నారాయణ స్పెషాలిటీ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు వివరాలను ఈఎన్టీ డాక్టర్ రమేష్‌బాబుతో కలిసి శనివారం ఆసుపత్రిలో జరిగిన విలేకర్ల సమావేశంలో డాక్టర్ హరిప్రసాద్‌రెడ్డి తెలియజేశారు. నగరానికి చెందిన 37 ఏళ్ల ప్రసాద్ చాలా కాలం నుంచి ముక్కు నుంచి నీరు కారేదన్నారు. 6 నెలల నుంచి ఎక్కువై తీవ్ర మైన నొప్పితో బాధపడేవారన్నారు. తాము పేషెంట్‌కు సీటీ, ఎంఆర్ఐ లాంటి పరీక్షలు చేయగా ముక్కులో ఎడమవైపున ఎథ్మాయిడ్ స్కల్ బేస్డ్ డిఫెక్ట్ మెనింగోసీల్, సీఎస్ఎఫ్ రినోరియా అనే క్లిష్టమైన జబ్బు ఉన్నట్లు గుర్తించామన్నారు. మెదడులోని నీరు కొన్ని భాగాలతో కనెక్షన్ ఉండి, ఇన్ఫెక్షన్‌కు గురై రినోనియా ముక్కు ద్వారా బయటకు రావడం జరిగేదన్నారు. అయితే తాము ఎండోస్కోపిక్ పద్దతిలో న్యూరో సర్జరీ డాక్టర్ విద్యాసాగర్ పర్యవేక్షణలో జబ్బు సోకిన భాగాన్ని కోత లేకుండా రిపేర్ చేశామన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని వారికి సైతం ఇలాంటి ఖరీదైన వైద్యాన్ని నారాయణమస్తు పథకంలో ఉచితంగా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి కృష్ణచైతన్య, డాక్టర్లు ఇంద్రనీల్, హిమజ, మత్తు డాక్టర్ ఫైన్, ఏజీఎం శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో శనివారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో చుటుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధికంగా పాల్గొన్నారు.

## సనాతన హిందూ ధర్మంతో రాజకీయం చేయొద్దు

**ప్రజా వ్యతిరేకతను దారి మళ్లించేందుకే బాబు డైవర్షన్ పాలిటిక్స్ అంటూ ఆరోపణ**

**చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించు అంటూ వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైసిపి నాయకులు**



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదం పై తప్పుడు ఆరోపణలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మంచి బుద్ధి ప్రసాదించు అంటూ నెల్లూరు జిల్లా వైఎస్ఆర్‌సిపి పార్టీ నాయకులు ఆధ్వర్యంలో నగరంలోని మాగుంట లేఔట్‌లో శనివారం వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైసిపి జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ ఇంచార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి, వైసిపి రూరల్ ఇన్చార్జి ఆనం విజయ్ కుమార్ రెడ్డి, నగర అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆలయంలో చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించు అంటూ ఆ కలియుగ వైకుంఠనాధుడుని వేడుకున్నారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తిరుమల లడ్డు అపవిత్రం జరిగిందని అవాస్తవమని అన్నారు. వందరోజుల పరిపాలనలో ఏం అభివృద్ధి చేశారు. చెప్పలేక డైవర్షన్ పాలిటిక్స్ కోసమే స్వామి వారి లడ్డు వివాదం తీసుకొచ్చారని తెలిపారు. లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగి ఉంటే కల్తీ జరిగిందని చంద్రబాబు నాయుడు ప్రమాణం చేయాలని తెలిపారు. అందుకనే జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు శ్రీ వెంకటేశ్వర ఆలయంలో చంద్రబాబు పాపాలను ప్రక్షాళన కోసం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన ప్రపంచ వ్యాప్తంగా గొప్ప విశిష్టత సంతరించుకున్న కలియుగం దైవం శ్రీ వారి లడ్డుకు రాజకీయ రంగు సనాతన ధర్మాన్ని మతాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపవిత్రం చేశారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక చేతులెత్తేసిందని ఎద్దేవా చేశారు. సిఎం చంద్రబాబు ప్రజా వ్యతిరేకతను దారి మళ్లించేందుకే డైవర్షన్ పాలిటిక్స్‌తో దేవుళ్లను రాజకీయం చేస్తున్నారని ఈ పద్ధతి సరికాదన్నారు. గత 25 సంవత్సరాలుగా రాజకీయాల్లో చేస్తున్న ఈ సందర్భంలోనూ దేవుళ్లను రాజకీయాలకు ఎవ్వరు వాడుకోలేదని తెలిపారు. తన స్వార్ధ ప్రయోజనాల కోసం ఇంతటి నీచ సంస్కృతికి చంద్రబాబు పాల్పడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి మహ్మద్ ఖలీల్ అహ్మద్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండరెడ్డి రంగారెడ్డి, రానా ప్రమోద్ రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడు కాకాణిని కలిసిన మాజీ ఎంపి ఆదాల



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని శనివారం నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి కలిసి అభినందించారు. ఈ మేరకు ఆయన నెల్లూరు నగరంలోని డైకాస్ రోడ్ సమీపంలోని మాజీ మంత్రి కాకాణి నివాసంలో కలిశారు. అనంతరం ఇరువురి అగ్రనాయకులు, జిల్లా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి, సిహెచ్ హరిబాబు యాదవ్, జిల్లా వైసిపి యూత్ అధ్యక్షులు మంగళ్లపూడి శ్రీకాంత్ రెడ్డి, షేక్ హంషీద్ ఆలీ, సయ్యద్ అలీం, షేక్ అల్లాబక్షు, ఇక్బాల్ బాయ్, ఎం. శ్రీధర్ బాబు, జాకిర్, కొండేటి నరసింహారావు, ముత్తంగి రామయ్య, కల్లూరు లక్ష్మిరెడ్డి, బెల్లంకొండ వెంకయ్య, ఆదిత్య, షాజీద్, తదితరులు ఉన్నారు.

## మైక్రో ఇరిగేషన్ కంపెనీల డిసిఓలతో సమీక్షా సమావేశం



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలో ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి పారుదల పథకం కింద జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అధికారులు ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్‌లో ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటిపారుదల పథకం క్రింద ఉద్యాన వన పంటకు మైక్రో ఇరిగేషన్ సౌకర్యం కల్పించడానికి తీసుకోవాల్సిన చర్యల పై మైక్రో ఇరిగేషన్ అధికారులు, మైక్రో ఇరిగేషన్ కంపెనీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ సంత్సరానికి 10,500 హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. అయితే ఇప్పటి వరకు 8,161 హెక్టార్లల భూములను రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మైక్రో ఇరిగేషన్ అధికారులు 1523 హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ అందించడానికి ప్రాథమిక తనిఖీలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో 147 మంది రైతులకు సంబంధించి 240 హెక్టార్లలో ఉద్యాన పంటలకు మైక్రో ఇరిగేషన్ సౌకర్యం అందించడానికి నాన్ సబ్సీడీ నగదును జమ చేయడం జరిగిందన్నారు. మైక్రో ఇరిగేషన్ కంపెనీల ప్రతినిధులు ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అన్నారు. మైక్రో ఇరిగేషన్‌కు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని ఆయన చెప్పారు. సమయం తక్కువ ఉన్నందున మైక్రో ఇరిగేషన్ లక్ష్యాలను పూర్తి చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, మైక్రో ఇరిగేషన్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో గుండె పదిలం



**నెల్లూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** ప్రతి రోజు యోగా, వాకింగ్‌లు చేస్తే గుండెతో పాటు, ఎలాంటి అనారోగ్యాల భారిన పడకుండా ఉండవచ్చని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ క్యాన్సర్ హాస్పిటల్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బిందు భార్గవ రెడ్డి తెలిపారు. నగరంలోని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో శనివారం ప్రపంచ గుండె దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బిందురెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యులు ప్రపంచ గుండె దినోత్సవ విశిష్టతను తెలియజేశారు. అలాగే హాస్పిటల్‌లోని ఆడిటోరియంలో యోగా ఫర్ హెల్తీ హార్ట్ అనే థీమ్‌తో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. యోగా మాస్టర్ డాక్టర్ స్వప్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వైద్యులు, వైద్య సిబ్బందితో పలు యోగాసనాలు వేయించారు. వివిధ రకాల యోగాసనాలతో పాటు ఊపిరి తీసుకోవడం, వదిలే ఆసనాలు కూడా వేయించారు. ఈ యోగాసనాలను ప్రతి రోజు చేస్తే గుండె సంబంధ సమస్యలు రావని డాక్టర్ స్వప్న తెలిపారు. అనంతరం మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బింధురెడ్డి మాట్లాడుతూ శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవం గుండె అని అన్నారు. ఆ గుండె పదిలంగా ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు యోగాసనాలు అలవాటుగా చేసుకోవాలని సూచించారు. తేలికపాటి యోగాసనాలు ద్వారా గుండెను దృఢంగా ఉంచుకోవచ్చని, ప్రతి ఒక్కరూ నిత్యం యోగాను ఆచరించాలని సూచించారు. అలాగే మానసిక ఒత్తిడి కూడా తగ్గించుకోవాలన్నారు. గుండె సంబంధించిన సమస్యలకు ఆధునిక చికత్స అందించేందుకు మెడికవర్‌లో అనుభవం కలిగిన వైద్యులు, అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ యశ్వంత్‌రెడ్డి, నర్సింగ్ హెడ్ శైలజ, మార్కెటింగ్ హెడ్ సతీష్, పీఆర్వో చందు వర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివారం కూడా విద్యుత్ బిల్లులు చెల్లించండి



**బుచ్చి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని ప్రజలు ఆదివా రం కూడా విద్యుత్ బిల్లులు చెల్లించాలని ట్రాన్స్‌కో ఏడి సిహెచ్.సతీష్ తెలి పారు. ఆదివారం బిల్లులు కట్టించుకునేందుకు బిల్లులు కట్టించుకునే కేంద్రం ఉంటుందని ఆయన తెలిపారు. ఆదివారం కడితే అపరాధరుసుం తప్పించు కోవ చ్చునని అన్నారు.ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తిరుమల లడ్డును కల్తీచేసి అపచారానికి ఒడికట్టిన జగన్‌రెడ్డి



**కావలి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** పరమ పవిత్రమైన తిరుమల, తిరుపతి వెంకటేశ్వరస్వామి లడ్డూను కల్తిచేసి వైసిపి ప్రభుత్వం అపచారానికి ఒడికట్టిందని కావలి పట్టణ టిడిపి, బిజెపి, జనసేన నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం కావలి పట్టణంలోని తెలుగుదేశంపార్టి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో టిడిపి కావలిపట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి సీనియర్‌నేత తిరివీధి ప్రసాద్, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బ సాయివిఠల్, బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందంలు మాట్లాడారు. డబ్బుకోసం ఏదైనా చేసే సిద్ధహస్తుడు మాజి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని విమర్శించారు. తల్లి, తండ్రి, దేవుడని కూడా చూడకుండా డబ్బులు సంపాదించడమే జగన్‌రెడ్డి లక్ష్యమని మండిపడ్డారు. తిరుమలలో జరిగింది ఘోరతప్పిదమని, నాణ్యతలేని ఆహారంతో అన్నదానం జరుగుతుందని తెలిపారు. నెయ్యి కల్తీ జరిగిందని బయటపడితే హిందువులను ఇబ్బంది పెట్టడం ఎలా అవుతుందన్నారు. చేసిన తప్పు కప్పిపెట్టమనడం ఎంతవరకు సమంజసమన్నారు. ఏడుకొండలను రెండు కొండలు చేస్తా అన్న వ్యక్తి ఎక్కుడున్నారో తెలుసునని, ఈ అపచారం చేసినవారిని కూడా వెంకటేశ్వరస్వామి తప్పక శిక్షిస్తారన్నారు. లడ్డులో జరిగిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు వైసిపి నాయకులు ఈ రోజు దేవాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఒక ముఖ్యమంత్రిస్థాయిలో ఉన్న వ్యక్తి పూర్తి ఆధారాలతో కల్తి జరిగిందని చెప్పడం జరిగిందన్నారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక అయిన లడ్డు కల్తీని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ వారివారి మత విశ్వాసాలను గౌరవించాలన్నారు. అలాగే జగన్‌మోహన్‌రెడ్డి కూడా డిక్లరేషన్‌పై సంతకం చేసి తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలన్నారు. వెంకటేశ్వరస్వామిని దర్శించుకోవద్దని జగన్‌రెడ్డికి ఎలాంటి నోటీసు ఇవ్వలేదన్నారు. నోటీసులు ఇచ్చారని జగన్‌రెడ్డి కావలి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలోని ఎన్నో దేవాలయాల్లో అపచారాలు జరిగాయన్నారు. ఏనాడూ సంప్రోక్షణ జరపలేదన్నారు. ఈ రోజు దేవాలయాల చుట్టూ వైసిపి నేతలు తిరగడం విడ్డూరంగా ఉందన్నారు. ఇటీవల జరిగిన మీడియా సమావేశంలో కావలి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి తిరుమల వెంకటేశ్వరస్వామికి, కొండబిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వరస్వామికి తేడా తెలియకుండా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. వందరోజుల్లోనే చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుందన్నారు. పెన్షన్ మొత్తాన్ని ఒకేసారి వెయ్యి రూపాయలుపెంచి నాలుగువేలు ఇచ్చారన్నారు. అన్నా క్యాంటిన్‌ల ద్వారా పేదల కడుపు నింపుతున్నారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేశారన్నారు. నిరుద్యోగులకు మెగా డిఎస్సి ని ప్రకటించడంతోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. విజయవాడలోని వరద ముంపు ప్రాంతాలను స్వయంగా ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పరిశీలించి పదిరోజులపాటు వాళ్లకు అందుబాటులో ఉంటూ ప్రతినిత్యం వారిని సంరక్షిస్తూ సహాయం చేస్తూ గడిపారన్నారు. హిందూధర్మం గురించి మాట్లాడే హక్కు జగన్‌రెడ్డికి లేదన్నారు. చేసిన తప్పును ఒప్పుకుని క్షమాపణ కోరాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు డాక్టర్ ఏగూరి చంద్రశేఖర్, అర్షియ బేగం, ఆత్మకూరు నాగ రాజు, మంచాల ప్రసాద్, కోటా వెంకట్, కావేటి చిన కోటయ్య, రఫి అహ్మద్, ఏటూరి శివకుమార్, టియన్‌టియుసి శాంతికుమార్, టియన్‌యస్‌యఫ్ శివ, కమ్మిశెట్టి రమణయ్య, వల్లేరి వెంకట కిరణ్, అక్కిలిగుంట సూర్య ప్రకాష్, దేవరాల సురేష్, జనసేన నాయకులు మన్నేపల్లి రిషికేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసం,నైపుణ్యాభివృద్దిపై అవగాహన

**వెంకటాచలం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** బాల,బాలికలకు వ్యక్తిత్వ వికాసం,నైపుణ్యాభివృద్దిపై అవగాహన సదస్సును డాక్టర్ జి ,దయాకర్‌రావుచే వెంకటాచలంలోని ప్రభుత్వ జానియర్ కళాశాలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు.అనంతరం అయన మాట్లుడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్ధిని విద్యార్ధులు సామజిక వనరులు తోడ్పాటు లేక జీవితంలో అనుకున్నాయి సాదించడానికి ఎంతో కష్టపడ వలసి వస్తుందన్నారు.తగినంత ప్రోత్స హం లంబించకా,నిద్రాణమైన యున్న శక్తి యుక్తులను నైపుణ్యాలను పదుగురిలో ప్రదర్శించే అవకాశము,దైర్యం లేక జీవితంలో ఉన్నత స్దాయికి చేరుకోనటలో ఎన్నో ఇబ్బందులను అదికమించాలవస్తుందన్నారు.చాల మంది యువత చెడు వ్యసనాలుకు గురై తమ జీవితాలను నాశనం చేసుకోవడం జరుగుతుందన్నారు.తల్లిదండ్రులు అశలను మద్యలోనే వదిలివేయడం జరగడం భాదకరం అన్నారు.ఇలాంటి సందర్బంలో తీసుకోవలసిన జాగ్రత్తలు నియమాలు గురించి విద్యార్ధులకు క్లుప్తంగా వివరించారు.ఈకార్యక్రములో ప్రిన్సి పాల వర ప్రసాద్ విద్యార్ధులు పాల్గోన్నారు.

## పోలీస్‌స్టేషన్ను తనిఖీచేసిన జిల్లా ఎస్పీ



**వింజమూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** వింజమూరు పోలీస్‌స్టేషన్ను శనివారం జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తనిఖీ చేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగా స్టేషన్ను తనిఖీ చేసి చార్జ్‌షీట్, రిజిస్ట్రేషన్ గదులను పరిశీలించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులకు అందించే సౌకర్యాల గురించి తెలుసు కున్నారు. అనుమానాస్పద మరణాలు, మహిళా సంబంధిత కుటుంబ తగాదాలు, మిస్సింగ్ కేసుల విషయంలో సత్వరమే ఎస్ఐలు స్పందించాలని ఆదేశించారు. ఇప్పటివరకు నమోదైన కేసుల్లో దర్యాప్తులను త్వరితగతిన చేయాలన్నారు. దొంగతనం కేసులో కోల్పోయిన ప్రాపర్టీ రికవరీపై విచారించాలన్నారు. గ్రామాలను సందర్శించి ప్రజలతో మమేకమై సమస్యలు, ఆస్తి నేరాల నివారణా చర్యలు చేపట్టాలన్నారు. ఫైబర్ మోసాల గురించి అవగాహన కల్పించాలన్నారు. అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నారు. మహిళలు, బాలికలపై జరిగే నేరాలు , చట్టాల గురించి అవగాహన కల్పించాలన్నారు. ఈసందర్భంగా ఎస్ఐ వీరప్రతాప్ స్టేషన్ సిబ్బంది కొరత ఉందని తెలిపారు. సానుకూలంగా స్పందించి త్వరలోనే సిబ్బంది నియామకాలు చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌బిఐ డియస్పీ శ్రీనివాసరావ్ , సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపిడిఓను కలిసిన ఎస్సీసెల్ కన్వీనర్



**వింజమూరు, సెప్టెంబర్28ప్రభాతవార్త:** వింజమూరు మండల ఎంపిడిఓగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కె.శ్రీనివాసులురెడ్డిని మండల ఎస్సీసెల్ కన్వీనర్ గంగపట్ల వెంగయ్య, జిల్లా క్రిస్టియన్‌మైనార్టీ కార్యవర్గ సభ్యుడు బూదాల లక్ష్మణ్‌లు కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా వెంగయ్య మాట్లాడుతూ మండలంలోని ఎస్సీ,ఎస్టీకాలనీల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు.

## వైకాపా నాయకులు విష్ణుదేవాలయంలో పూజలు



**మనుబోలు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు ప్రసాదంపై తెలుగుదేశం కూటమి ప్రభుత్వం విష ప్రచారం చేస్తుందని, భక్తుల మనోభావాలను దెబ్బతీస్తు ందని వైకాపా మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి ఆరోపించారు. స్థానిక విష్ణు దేవాలయంలో శనివారం ఉదయం పార్టీ నాయకులతో కలిసి పూజలు నిర్వహించి మీడియాతో మాట్లాడారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత తమ నాయకు డు, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని లడ్డు విషయంలో అబాసుపాలు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వచ్చి హుందాగా రాజకీయాలు చేయకుండా భక్తులు మనోభావాలు దెబ్బతీసేలా చేస్తుందనిపేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఒక పెన్షన్ తప్ప ఏ ఒక్క పని చేయలేదని విమర్శించారు. ఇసుక ధరలు పెరిగిపోయాయని, అమ్మ ఒడి పథకాన్ని అమలు చేయలేదని హరగోపాల్‌రెడ్డి దుయ్యబట్టారు. లడ్డు విషయంలో కరుణాకర్‌రెడ్డి ప్రమాణం చేయడానికి సిద్దపడడ్డ పోలీసులు ఎందుకు అడ్డుపడ్డారని నిలదీశారు. ఈ విషయంలో వైకాపా ప్రభుత్వం చిత్తశుద్దితో పని చేసిందని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల జాడ లేదని విమర్శించారు. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని హరగోపాల్‌రెడ్డి చెప్పారు. రాజకీయ లబ్దికోసం చంద్రబాబునాయుడు చేసిన విష ప్రచారాన్ని ఆయన ఖండించారు. ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం డిక్లరేషన్‌పై సంతకం పెట్టి జగన్‌మోహన్‌రెడ్డి తిరుమలకు పోవాలనే షరతు పెట్టడం సమంజసం కాదని, వంద రోజులు ప్రభుత్వం కాకముందే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. జగన్‌మోహన్‌రెడ్డిని తిరుమలకు పోకుండా అడ్డుకున్నా ప్రజల మనసులో నుంచి అడ్డుకోలేరని హితవు చెప్పారు. మాజీ నెట్‌క్యాప్ డైరక్టర్ దాసరి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలు పక్కన పెట్టి తిరుమల వెంకటేశ్వరస్వామి లడ్డు వివాదాన్ని సృష్టించడం ఏమిటని విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యవహరిస్తున్నారని, మా మతం, మానవత్వం అని జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో రాక్షస పాలన కొనసాగుతుందని మండిపడ్డారు.ముందుగా పార్టీ నాయకులంతా విష్ణు దేవాలయంలో పూజలు చేశారు. పూజారి హనుమాచారి పార్టీ నాయకులకు దగ్గరుండి పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు దువ్వూరు సుధాకర్‌రెడ్డి, డి.వేణుగోపాల్‌యాదవ్, చల్లా నవకోటి, చలగల దయాకర్, పోసూరు కోటేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాడులో మన ఇల్లు-మన గౌరవం



**మర్రిపాడు, సెప్టెంబర్28ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం కేంద్రంలోని జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న లే అవుట్‌లో మన ఇల్లు-మన గౌరవం హౌసింగ్ లబ్ధిదారులకు అవగాహనా సదస్సును శనివారం నిర్వహించారు. మండల హౌసింగ్ అధికారి రవి అధ్యక్షతన మండల టిడిపి అధ్యక్షుడు ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, మాజీ అధ్యక్షుడు శాఖమూరి నారాయణ ఆధ్వర్యంలో అవగాహనకల్పించారు. ఈకార్యక్రమానికి మర్రిపాడు మండల హౌసింగ్ ప్రత్యేకాధికారి ఆత్మకూరు తెలుగుగంగ ప్రాజెక్ట్ డిప్యూటీ కలెక్టర్ రాజారమేష్ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు ప్రభుత్వం కేటాయించినట ఇళ్ళను 2025 జనవరి 20వ తేదీలోపు పూర్తిచేసుకోవాలని లేని పక్షంలో అవి రద్దు అవుతాయన్నారు. పొదుపులో ఉన్న గ్రూపు సభ్యులకు 35వేల రూపాయలు, బ్యాంకులు కూడా రుణాలు ఇస్తాయని వాటిని ఉపయోగించుకొని త్వరగా ప్రతి ఒక్కరూ తమతమ ఇళ్ళను పూర్తిచేసుకోవాలని లబ్ధిదారులను కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ పరిమి నాగమణి, సర్పంచ్ ఎస్.కె.బీబీజాన్, ఉపసర్పంచ్ గంగవరపు ,ఎన్నప్పనాయుడు, టిడిపిఇ గ్రామ అధ్యక్షుడు శాఖాపురం సురేష్, జనసేనపార్టీ మండల అధ్యక్షరాలు ఒరుగంటి ప్రమీల, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది , హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు



**ఇందుకూరుపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి లడ్డూ ప్రసాదంపై తప్పుడు ఆరోపణలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మంచి బుద్ధి ప్రసాదించు అంటూ వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఇందుకూరుపేట మండలం ముదివర్తిపాలెం శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు వైసీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, తిరుమల లడ్డు విషయంలో అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారన్నారు. మా నాయకుడు మా ప్రభుత్వం తిరుమలలో ఎలాంటి అపచారం చేయలేదని వారు అన్నారు. ప్రభుత్వం అభివృద్ధి చేయడం మానేసి డైవర్షన్ రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. ముదివర్తిపాలెం సర్పంచ్ గుమ్మడి శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకులు మనోహర్, శేష, పరమయ్య, వీరి వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో మన ఇల్లు- మన గౌరవం



**మనుబోలు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మంజూరు చేసిన స్థలాల్లో పక్కా గృహాలు నిర్మించుకుని సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ నాయకులు, మాజీ ఎంపీపీ చేరెడ్డి పట్టాభి రామిరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక జగనన్న కాలనీలో స్పెషల్ ఆఫీసర్ ఎంవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో హౌసింగ్ ఏఈ రవికుమార్ సమక్షంలో శనివారం ఉదయం మన ఇల్లు- మన గౌరవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ ఎంపీపీ రామిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాదిరి కాకుండా కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల ఇళ్ల నిర్మాణానికి కావాల్సి న నగదు, సిమెంటు, కమ్మి, ఇసుక ఇస్తారని, త్వరితగతిన ఇల్లు పూర్తి చేసుకుని వాటిలో నివసించాలని విజ్ఞప్తి చేశారు. స్పెషల్ ఆఫీసర్ ఎంవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ జాతీయరహదారి పక్కన ఇంత మంచి లేఅవుట్లు ఎక్కడా లేవని, ఇళ్లు నిర్మించుకుని కుటుంబ సభ్యులతో హాయిగా గడపాలని తెలిపారు. మీకు ఇళ్లు కట్టించే బాధ్యత తమదని చెప్పారు. ఇల్లు నిర్మించుకోవడానికి ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల ఇళ్ల నిర్మాణం కొరకు చిత్తశుద్ధితో పని చేస్తున్నారని తెలిపారు. కలెక్టర్ ఎప్పటికప్పుడు ఇళ్ల నిర్మాణంపై సమీక్షిస్తున్నారని గుర్తు చేశారు. హౌసింగ్‌ఏఈ రవికుమార్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణంలో తమ సహకారం ఉంటుందని, ఏ అవసరం ఉన్నా వర్క్‌ఇన్‌స్పెక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఎంపీడీఓ గండవరపు వెంకటేశ్వర్లు, ఇన్‌ఛార్జీ పంచాయతీ కార్యదర్శి చల్లా చెంచుప్రసాద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వర్క్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, కాంట్రాక్టర్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## రాపూరులో వైసిపి నాయకుల పాప ప్రక్షాలన పూజలు



**రాపూరు,సెప్టంబరు28ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులో వైసిపి నాయకులు పాప ప్రక్షాలనా పూజలను శనివారం నిర్వహించారు. తిరుమల లడ్డులో ఎటువంటి కల్తీ జరగనప్ప టికి,కల్తి జరిగినట్లుగా ప్రచారం చేస్తూ అధికార పార్టీ నాయకులు భక్తుల మనో భావాలని దెబ్బతీస్తున్నారన్నారు. దీంతో పాటు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితిరుమల పర్యటనను సైతం వారు అడ్డుకున్నారన్నారు. వీటి అన్నింటికి నిరసనగా రాష్టంలోని అన్ని దేవాలయాలోపాప ప్రక్షాలనా పూజలు చేయలన్న రాష్ట పార్టీ ఆదేశాల మేరకు ఈ పూజలు నిర్వహించినట్లు వైసిపి పార్టీనాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రాపూరు బస్టాండ్‌లోని పిచ్చిరెడ్డి కళ్యాణ మండపం నుండి సిద్దలయ్యసెంటర్‌లోని సిద్దలయ్య గుడి వద్దకు ర్యాలీగా చేరుకోని సిద్దలయ్య స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వైసిపి పార్టీ నాయకులు పాల్గోన్నారు.

## మాలకొండ ఆదాయం రూ.7లక్షలు



**వలేటివారిపాలెం సెప్టెంబరు 28, ప్రభాతవార్త :** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించిపూజాకార్యక్రమాలు నిర్వహించారు.తద్వారా సా ్వమివారికి రూ.7,04,120లు మేరఆదాయం సమకూరింది.ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ,రఘురామారావులు భక్తులకు తీర్థప్రసాదాలు అ ందచేశారు. భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.6,100లు కుంకుమార్చన పూజల వలన రూ.19,640లు, తలనీలాలు టిక్కెట్లు వలన రూ.26,500లు,వాహనపూజల వలన రూ.3,460లు, ప్రత్యేకదర్శనం రూ.1,71,400లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ. 680లు,రూముల అద్దెలు రూ.24,280లు, కవర్లు అమ్మకం వలన రూ.5,400లు, అన్నదానం నిమిత్తం రూ.2,53,770లు,లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,92,890లుచొప్పున స్వామివారికి భక్తులు సమర్పించారు.

## ఏపూరు 2 అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహర మాసోత్సవాలు



**ఏపూరు(రాపూరు),సెప్టంబరు28ప్రభాతవార్త :** మండలంలోని ఏపూరు గ్రామ అంగన్‌వాడీ 2 కేంద్రంలో శనివారం ఫోషణ్ మహ ఉత్సవాలు నిర్వహించారు.ఈ సందర్బంగా గోను పల్లి సెక్టార్ సూపర్‌వైజర్ కె. రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. దిని వల్ల మంచి ఆరోగ్యం లభిస్తుందనితెలిపారు. ప్రతి ఒక్కరు మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని, పెరటి తోటల పెంపకం ద్వారామంచి పోషక విలువలు వున్న ఆహారం దొరుకుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు,సహాయకులు, గర్భవతులు,బాలింతలు,పిల్లల తల్లులు వున్నారు.

## పాఠశాలకు బీరువా బహూకరణ



**వింజమూరు, సెప్టెంబర్28ప్రభాతవార్త :** వింజమూరు మండలం నల్లగొండ్ల పంచాయతీలోని ప్రాథమిక పాఠశాలకు సర్పంచ్ అన్నపురెడ్డి ప్రమీల-వెంగళరెడ్డి దంపతులు బీరువా, ఆఫీస్ టేబుల్‌ను, విద్యార్థులకు విద్యాసామాగ్రిని బహూకరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని స్థానిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు కె.మధుసూధన్‌రెడ్డి కోరగా బీరువా, టేబుల్, విద్యాసామాగ్రిని అందించామన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు చక్కని బోధన అందిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, వెంకటరమణ, సుబ్రహ్మణ్యం, సరిత తదితరులు పాల్గొన్నారు.

## గృహనిర్మాణ పనులు పరిశీలన



**సైదాపురం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని షామైన్ ప్రాంతంలో ఉన్న లేఅవుట్ల లోని గృహ నిర్మాణ పనులను ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్, హౌసింగ్ ఏఈ భాస్కరరావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు స్వయంగా లబ్దిదారులతో మాట్లాడి నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకునే విధంగా వారికి అవగాహన కల్పించారు. వెలుగు ద్వారా నిర్మాణానికి రూ.30వేలు ఇవ్వడం జరుగుతుందని వారు లబ్దిదారులకు తెలిపారు.

## రాబిస్‌వ్యాదిపై అందరికి అవగాహన అవసరం




**నెల్లూరు ,సెప్టెంబరు28 ప్రభాత వార్త-విద్య :** మానవులు, జంతువులపై రాబిస్ వ్యాది కలిగించే అనరా ్ధలపై అందరికి అవగాహన ఉండాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ సర్వేలైన్స్ అధికారి డాక్టర్ సింగంశెట్టి భాస్కర్ పేర్కొన్నారు. బ్లాక్‌బోరు మిత్రమండలి సిపి అండ్ పిహెచ్ పిడబ్ల్యుఏ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నగరంలోని స్దానిక వెంకటేశ్వరపురంలోని శ్రీ విశ్వభారతి ఇంగ్ల ్లిషు మీడియం పాఠశాలలో రాబిస్‌వ్యాదిపై అవగాహన కార్యక్రమం, ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మెదటి రాబిస్ వ్యాక్సి న్‌ను అభివృద్ధి చేసిన రసాయన శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ వర్ధంతిని పురస్కరించుకుని ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబరు28ని ర్యాబిస్ నియంత్రణ దినోత్స వంగా జరుపుకోవటం జరుగుతుందన్నారు. రాబిస్ వ్యాధి సోకిన మనిషి లేదా జంతువులు ఇతర జంతువులను కరిచినప్పుడు లేదా గీతలు వేసినప్పుడు ఈ వ్యాధి ఒకరినుండి వేరోకరికి వ్యాప్తి చెందుతుందన్నారు. కుక్కకాటు వల్ల 99శాతంకంటే ఎక్కువ కేసులు నమోదు అవుతున్నాయన్నారు. ఈ వ్యాదిబాదిన పడి ప్రపంచ వ్యాప్తంగా సంవత్స రానికి 59వేల మంది ప్రాణాలను విడుస్తున్నారన్నారు. ఇది సోకిన వారికి జ్వరం, నీటి భయం, తలనొప్పి, వికారం, వాంతులు, కొంతమందికి పక్షవాతం లక్షణాలు ఉంటాయన్నారు. దీనిని నివారించేందుకు పెంపుడు జంతువులకు టీకాలు వేయించాలని కోరారు. జంతువలు వలన గాయాలు అయితే వెంటనే రక్తగాయాలను సబ్బుతో బాగా కడిగి శుభ్రపరుచుకోవాలని, దగ్గరలోని ఆపుపత్రికి వెల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.ప్రమోద్, ఇమ్రాన్‌ఖాన్, సనాఉల్లా , శివప్రసాద్, మహమ్మద్‌గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరహిత విమర్శలు చేయడం దుంగల ముఠాకు తగదు



**కోవూరు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని సంక్షేమం ,అభివృద్ది వైపు తీసుకొని పోయేలా దృష్టి పెడుతున్న ముఖ్యమంత్రిపై తమ పార్టీ ఉనికిని కాపాడుకునేందుకు దుంగల ముఠా విమర్శలు చేయడం అర్ధరహితమని కూటమి నాయకులు పేర్కున్నారు. కోవూరులో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతుతిరుమల లడ్డు వ్యవహారంలో ల్యాబ్ ఇచ్చిన నివేదక ప్రకారం ముఖ్యమంత్రి మాట్లాడితే దానిని కూడా ఈ దుంగల ముఠా నేత అయిన మాజీ ముఖ్యమంత్రి విమర్శలు చేయడం సబబు కాదని అన్నారు. ప్రజలు నీమీద ఇష్టం లేకనే ఎన్నికలలో 11 సీట్లు ఇచ్చారని అయినా కూడా నీ పార్టీ నాయకులకు బుద్ది రాలేదని అన్నారు. దుంగల ముఠా అంతా ఒక దగ్గర చేరి దొంగదొంగ అని అరవడం అర్ధరహితమన్నారు.ఈవిఎంలపై ఈ ముఠానాయకులు అవాకులు చెవాకులు పేలితే వారిపై పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు మాజీ ముఖ్యమంత్రికి,ప్రస్తుత ముఖ్య మంత్రికి నక్కకు,నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని అన్నారు.ప్రజలకు మేలు చేసేందుకే ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రకృతి వనరులను దోచుకున్న ఈ ముఠా నేతల చరిత్ర కోవూరు ప్రజానికానికి అంతా తెలుసునని అన్నారు. అందుకు కోవూరు ప్రజానికం తమ పార్టీ అభ్యర్ధి ప్రశాంతిరెడ్డికి 55 వేల మెజార్టీ ఇచ్చారని అన్నారు.కేవలం ఉనికిని కాపాడుకునేందుకే విమర్శలు చేస్తున్నారని ఇకనైనా మా సిఎంపైన ,మాడిప్యూటి సిఎంపైన విమర్శలు చేయడం మానుకోవాలని అన్నారు. కేవలం తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు మాత్రమే అయిందని గత 5 సంవత్స రాలలో మీరు చేసి న అవినీతిని ప్రజల ముందు పెట్టేందుకు తాము సిద్దంగా ఉన్నామని అన్నారు. గుడిలో నిధులు స్వాహ చేసే నేతలు కూడా గుడిలోకి వచ్చి నీతి వాఖ్యాలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో కూటమి నేతలు ఇంతా మల్లారెడ్డి,టి.అశోక్‌రెడ్డి, జి.అశోక్‌కుమార్, పి.మధుసూదన్‌రావు,టి సుబ్బా రావు, శ్రీనివాసులు, సిహెచ్ శ్రీనివాసులురెడ్డి,శ్యామ్ సుందర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## వైభవంగా శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణ మహోత్సవం



**పెంచలకోన(రాపూరు),సెప్టంబరు27ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వారి కళ్యాణ మహోత్స వం శనివారం వైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం స్వామి వారి మూలమూర్తికి అభిషేకం నిర్వహి ంచారు. అనంతరం గోపూజ,ప్రత్యేక పుష్పా లంకరణ ,పూజలు నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు స్వామి వారిఆస్థాన మండపంలో శ్రీ ఆదిలక్ష్మీ,చెంచులక్ష్మీ సహిత శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి ఉత్స వ మూర్తులకుకళ్యాణ అలంకారం నిర్వహించి ఆలయ వేదపండితులు,అర్చక స్వాములు వేదమంత్రోచ్చరణలతో భక్తి శ్రద్దలతోస్వామి వారి కళ్యాణమహోత్స వం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి అమ్మవార్లను తిరుచ్చిపైపుంచి ప్రాకారోత్స వం నిర్వహించిన అనంతరం స్వామి వారి సహస్రదీపాలంకరణ మండపంలో సహస్రదీ పాలంకరణసేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామ అమ్మవార్లను దర్శించుకోని పూజలునిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ డిప్యూటీ కమీషనర్‌పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షించారు. స్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకుల రామయ్యస్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు మధు స్వామి, శశి స్వామి, వర్ధన్ స్వామి, వినోధ్ స్వామి,నాగరాజు స్వామి,వేదపండితులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లిలక్ష్మీ నారాయణ, ఇతర సిబ్బంది వున్నారు.

## రేబాలలో మన ఇల్లు, మన గౌరవం



**బుచ్చి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి మెప్మా పిడి రవీంద్ర పాల్గోని లబ్దిదారులతో మాట్లాడారు.లబ్దిదారులు తమ సమస్యలను పిడి దృష్టికి తీసుకొని వెళ్లారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇళ్ళ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఇళ్ళ నిర్మాణాలు చేపట్టేందుకు పొదులపు సంఘాలలో ఉన్న లబ్దిదారులకు మెప్మా తరుపున రుణాలు మంజూరు చేయిస్తామని తెలిపారు. పొదుపు గ్రూపులో లేని లబ్దిదారులకు డాక్యుమెంట్ తనకా పెట్టి బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఎవరైతే ఇల్ళు నిర్మాణాలు చేసేందుకు ఆసక్తి చూపుతారో వారి వివరాలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. దీనిపై బ్యాంకులలో సమావేశం నిర్వహించి వారికి రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. లబ్దిదారులకు ప్రభుత్వం తరుపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. లబ్దిదారులు నిర్మాణాలను పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. లబ్దిదారులు నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ నరసింహారావు, ఎంపిపి శ్రీనివాసులు, టిడిపి నాయకులు లఘంతోటి మస్తానయ్య తదితరులు పాల్గోన్నారు.

## ఉచిత న్యూరాలజీ మెడికల్ శిభిరం



**విడవలూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** మండలం వావిళ్ళ జడ్పి హైస్కూల్ పరిధిలో ఉచిత న్యూరాలజీ మెడికల్ శిభిరం నిర్వహించడం జరుగుతుందని జనసేన మండల అధ్యక్షులు కమతం శ్రీనాథ్ యాదవ్ శనివారం తెలిపారు. ఈ శిభిరంలో పక్షవాతం, మూర్చ వ్యాధి, తలనొప్పి, పార్కిన్సన్ థిస్ఇస్ మెడ నొప్పులకు డాక్టర్ బిందు మీనన్ చికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు.

## అలహాబాద్ యన్ఐటి ప్రొఫెసర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్‌కు 25వేలు విరాళం



**కావలి రూరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** అలహాబాద్‌లోని మోతిలాల్ నెహ్రూ యన్ఐటిలో గణితశాస్త్ర ప్రొఫెసర్, డాక్టర్ బెహ్రా శ్రీనివాస్,హెడ్ఆఫ్ జనరల్ సెక్షన్ గన్న వరం గవర్నమెంట్ పాలిటెక్నిక్ యొక్త రీసెర్చ్‌గైడ్‌గా పనిచేస్తున్న డాక్టర్ శివవదత్ కుమార్ కావలి లోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలను శనివారం సందర్శించి అక్కడి సౌకర్యాలను అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించడం జరిగింది. ఎంతో సంతృప్తిచెంది ఉదారస్వభావంతో 25వేల రూపాయలను కళాశాల అభివృద్ధి ప్రయోజనాలకోసం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎ.సుశీల్‌కుమార్‌ప్రియ,కళాశాల సిబ్బంది ప్రొఫెసర్ డాక్టర్ శివవదత్ కుమార్ అందించిన సహా యానికి కృతజ్ఞతలు తెలియచేసి ఆయనను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.

## జిల్లా శాలివాహన సంఘం సమావేశానికి సన్నాహాలు



**బుచ్చి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** ఈనెల 29న నెల్లూరులో జరిగు జిల్లా శాలివాహన సంఘం సర్వసభ్య సమావేశానికి సన్నాహాలు చేస్తున్నట్లు శాలివాహన సంఘం నాయకులు తెలిపారు.బుచ్చిరెడ్డిపాళెంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతుఈకార్యక్రమానికి శాలివాహన సంఘానికి చెందిన వారందరు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో శాలివాహన సంఘం జిల్లానాయకులు బెజవాడ ఆది శేషయ్య, పెళ్లూరు సుమన్ ప్రజాపతి,గొట్టం శ్రీరాములు, పత్తిపాటి లక్ష్మయ్య, పత్తిపాటి రామయ్య,బుచ్చి నాయకులు,పొదలకూరు వెంకటసుబ్బయ్య, కావలి అంకయ్య, ఆలూరు వెంకటశేషయ్య,ఆలూరు శ్రీనివాసులు,పెట్లూరు కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు. 29న జిల్లాలో జరిగే సమావేశంలో అందరు పాల్గోనాలని జిల్లానాయకులు పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో మొక్కలు నాటిన స్వచ్ఛంద సంస్థలు



**కావలి రూరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతహిసేవ 2024 కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నెహ్రూ యువకేంద్రం కోఆర్డినేటర్ ఎ. మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రహీం చారిటబుల్ ట్రస్ట్, ప్రియదర్శిని మహిళ మండలి, విసేవ ఫౌండేషన్ సహకారంతో శనివారం కావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాలనందు మొక్కలు నాటి వైద్యశాల పరిసరాలలోని చెత్తను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా వైద్యశాల మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ పద్మావతి పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా స్వచ్ఛతహిసేవ 2024 కార్యక్రమాన్ని ఈ నెల 17 నుండి అక్టోబర్ 2వ తేది వరకు జరుగుతాయని తెలియచేశారు. మెరుగైన పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రత నిర్వహణతోనే స్వచ్ఛగ్రామాలుగా రూపుదిద్దుకుంటాయన్న జాతిపిత మహాత్మాగాంధి నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలియచేశారు. పర్యావరణ పరిరక్షణ గురించి అందరు అవగాహన కలిగి ఉండి ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని తెలియచేశారు. ఏరియా వైద్యశాల డైరక్టర్లు పబ్బ సాయివిఠల్, ఆత్మకూరి నాగలక్ష్మి, రహీం చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ మహ్మద్ అబ్దుల్ అలీం, ప్రియదర్శిని మహిళ మండలి అధ్యక్షురాలు షేక్.ఖాదర్‌బి, విసేవ ఫౌండేషన్ ఛైర్మన్ వినయ్‌కుమార్ మరియు వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉన్నత పాఠశాలనందు గుర్రం జాషువ జయంతి

**కావలి రూరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** కావ లి వెంగళరావునగర్‌లోని శ్రీ పొట్టిశ్రీరాములు ము న్సిపల్ ఉన్నత పాఠశాలనందు ప్రముఖ కవి, రచయిత, ఉపాధ్యాయులు నవయుగ కవి చక్ర వర్తి అయిన గుర్రం జాషువ జయంతిని పాఠశాల ఉపాధ్యాయులు వైరజని ఆధ్వర్యంలో పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రచయిత, కవి అయిన సయ్యద్ హయ్యుల్ హయ్యుం అధ్యక్షతన శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు రజని మాట్లాడారు. జాషువ కవి పరిచయం గురించి తెలియచేస్తూ సామాజిక పరిస్థితులపై ఎన్నో రచనలు చేసి జనచైతన్యం కలిగించిన ఘనుడు అని తెలియచేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యుల్ హయ్యుం మాట్లాడారు. జాషువ రచనలు ప్రపంచానికి చైతన్యం కలిగించి ఆలోచింపచేసి విశ్వవిఖ్యాతి పొంది విలీనియం కవిగా ఎమ్మెల్సీగాను తిరుపతి వెంకట కవులలో ఒకరైన చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి కవికోకిల అయిన జాషువ కాలికి గండపెండేరం తొడిగి ఇలాంటి కవీశ్వరుని పాదాలు తాకి నాజన్మ ధన్య మైందని అంతటి ఘనత పొందిన వ్యక్తి అని కొనియాడారు. యన్‌సిసి అధికారి టి.కొం డారెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు బి.శాంతకుమారి, షర్వాణి,కెయస్. అంజాద్ అలి,ఐ.శ్రీనివాసులు, కె.యేసురత్నం,జె.గౌరిశంకర్, దుర్గాప్రసాద్, వి.శ్రీనివాసులు,షేక్.రఫి,జి.శ్రీనివాసులు తదితరులుపాల్గొని గుర్రంజాషువ ఘనతను, జీవితచరిత్రను తెలియచేశారు.

## త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి



**వెంకటాచలం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** త్వరితగతిన గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని సర్వేపల్లి నియోజకవర్గం ప్రత్యేక అధికారిణి ఉషారాణి హౌసింగ్ అధికారులకు సూచించారు.మండల పరిధిలోని గోలగమూడి కంటేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న లేవుట్‌ల్లో ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.అనంతరం ఉషారాణి మాట్లడుతూ2025 మార్చి నాటికి పూర్తి చేయాలని లేనిపక్షంలో నగదు వెనకు వెళ్లుతుందన్నారు.ప్రతి లబ్దిదారుడుతో మాట్లడి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.సమస్యలు ఉంటే తమ దృష్టికీ తీసుకొని వస్తే పరిష్కరిస్తామన్నారు.ఈకార్యక్రముంలో తహశీల్దార్ శ్రీనివాసులు,ఎంపీడీవో హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు,నాయకులు చెంచురామయ్య కంటేపల్లి కట్టప్ప,గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వార్ధ రాజకీయాలు కోసం వెంకటేశ్వ స్వామిని



**వెంకటాచలం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** టిడిపి స్వార్ధ రాజకీయాలు కోసం కలియుగ వైకుంఠ వెంకటేశ్వర స్వామి రాజకీయంగా వాడుకోవడం దురదృష్టకరమని ఇలాంటి దుర్మాగ రాజకీయాలు ఎన్నడు జరగలేదని జిల్లా వైసిపి ఉపాధ్యక్షులు మండల వెంకటశేషయ్య పేర్కొన్నారు.మండల పరిదిలోని కసుమూరు గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎంపిపి మందా కవిత, వైస్ ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డితో కలిసి ప్రాయశ్చిత్త పూజా కార్యక్రములు నిర్వహించారు.అనంతరం శేషయ్య మాట్లడుతూ సిఎం హోదాలో ఐదు సార్లు శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరుమల వెళ్లకుండా అడ్డుకోవడం దుర్మార్గం అన్నారు. లడ్డులో కల్తీ నెయ్యి లేదంటూ సాక్షత్తు టిటిడి ఈవో శ్యామలరావే చెప్పినా దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు.పుణ్యక్షేత్రమైన తిరుమలకి జగన్‌మోహన్‌రెడ్డి రానున్నారంటూ పోలీసులు పహరాతో అనేక ఆంక్షలు ఉద్రిక్తత వాతావరణం కల్పించడం దారుణమన్నారు.చంద్రబాబు నోటి నుండి వచ్చిన అసత్యాలకు ప్రాయశ్చిత్తంగా చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని వెంకటేశ్వర స్వామిని వేడుకుంటా పూజలు నిర్వహించామన్నారు. మండలంలోని వైసిపి నాయకులు సర్పంచ్‌లు ఎంపీటిసి సభ్యులు పాల్గొన్నారు.

## నీటి సమస్యపై దృష్టిపెట్టిన కార్యదర్శి



**సీతారామపురం సెప్టెంబర్ 28ప్రభాతవార్త** సీతారామపురంలోని చిన్ననాగంపల్లి పంచాయితీలో నీటి సమస్య గురించి పంచాయితీ కార్యదర్శి పి.రవీంద్ర ఇంటింటికి వెళ్లి పరిశీలిస్తుండగా కొంతమంది నీటి వారి యొక్క పొలాలకు కనక్షన్ ఇచ్చి పొలాలకు వాడడం వలన మిగిలిన ప్రజలకు త్రాగునీటి కొరత ఏర్పడిందని అందువలన ఈవిధంగా నీటిని పొలాలకు వాడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుం టామని కనక్షన్లు తొలగించి వారిని హెచ్చరించడం జరిగింది.ఈకార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## పౌష్టికాహార వారోత్సవాలలో రక్తహీనతపైన అవగాహన



**బుచ్చి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కొండాయగుంట అంగన్‌వాడీ సెంటర్‌లో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ శకుంతల తల్లుల కు,గర్భ వతు లకు రక్తహీ నత ను గురించి అవగాహన కల్పించారు. గర్భవతుల కు,తల్లులు పౌష్టికాహారం తప్పక తీసు కోవాలని సూచించారు.పాలు,గుడ్లు, పండ్లు, కూరగాయాలు,ఆకుకూరాలు తప్పక తీసుకోవాలని సూచిం చారు. అలాగే ప్రభుత్వం ఇచ్చి పౌష్టికాహారాన్ని కూడా విధిగా తినాలని ఆమె చెప్పారు.అలాగే గర్భవ తులందరు ప్రభుత్వ వైద్యశాలలోనే కాన్పులు చేయించుకోవాలని ఆమె కోరారు.ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సిహెచ్ .అనిత (ఎడబ్లూ),ఎ.వి రమణమ్మ, ఢి.శివపార్వతీ, సిహెచ్ స్వర్ణలత, సిహెచ్ సుప్రజ, డి సలోమి, ఆశా జి.అరుణ,ఎం.పద్మ ,తల్లులు,గర్భవతులు పాల్గొన్నారు.

## మాగుంట పార్వతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన శ్రీనివాసులురెడ్డి



**నెల్లూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త-వైద్యం** మాగుంట పార్వతమ్మ అనారోగ్య కారణాలతో ఇటీవల తుది శ్వాస విడిచారు. ఈ నేపధ్యంలో ఆమె కుటుంబ సభ్యులను శనివారం నగరంలోని మాగుంట నివాసంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కలిశారు. వారిని పరామర్శించి సంతాపం ప్రకటించారు. మంచి తనానికి, నిరుపేదలకు సాయం చేయడానికి మాగుంట కుటుంబం ఎల్లప్పుడూ ముందుంటుందని కోటంరెడ్డి అన్నారు. మాగుంట పార్వతమ్మ నిస్వార్ధంగా రాజకీయాలు చేసి నిరుపేదలకు సేవ చేశారని ఆయన కొనియాడారు. మాగుంట కుటుంబంతో ఉన్న సాన్నిహిత్యాన్ని కోటంరెడ్డి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సుజన్ తదితరులు ఉన్నారు.

## నెల్లూరులో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**నెల్లూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త-వైద్యం** నగరంలో ఆదివారం 11కేవీ వీఆర్సీ ఫీడర్ పరిధిలో చెట్లకొమ్మల తొలగింపు కారణంగా వెజిటబుల్ మార్కెట్, వీఆర్సీ సెంటర్, చాకలి వీధి, ఆచారి వీధి పరిసర ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని నెల్లూరు టౌన్ డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం.శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యుత్ బిల్లులు కేంద్రాలు యధాతధం

**నెల్లూరు, సెప్టెంబర్28, ప్రభాతవార్త-వైద్యం** ఆదివారం సెలవు దినం అయినప్పటికి జిల్లాలోని విద్యుత్ బిల్లులు వసూళ్ల చేసే అన్ని కేంద్రాలు యథాదథంగా పని చేస్తాయని వినియోగదారులు ఆదివారం కూడా బిల్లులు చెల్లించుకోవచ్చని , ఈఅవకాశాన్ని వినియోగదారులు వినియోగించుకోవాలని శనివారం విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## కేసులపై అలసత్వం లేకుండ దర్యాప్తు వేగవంతం చేయాలి జిల్లా ఎస్‌పి ఆదేశం



**జలదంకి,సెప్టంబర్28,ప్రభాతవార్త:** జలదంకి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల విషయంలో అలసత్వం లేకుండ దర్యాప్తు వేగవంతం చేయాలని జిల్లా ఎస్‌పి జి కృష్ణకాంత్ ఎస్ఐ లతీఫ్‌ఉన్నీసాను ఆదేశించారు.జలదంకి పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్‌పి కృష్ణకాంత్ శనివారం ఆకస్మికంగ తనిఖీ చేశారు.ఈసందర్భంగ స్టేషన్ పరిసరాలను,స్టేషన్ పరిధులను,మ్యాప్‌లను,భౌగోళిక స్థితిగతులను,రిసెప్షన్ గదిని పరిశీలించారు.అనంతరం పోలీస్ స్టేషన్‌లోని సిబ్బందికి పలు సూచనలను చేశారు.అనుమానస్పద మరణాలు,హత్యలు,లైంగిక,వరకట్న వేదింపుల కేసుల విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని హెచ్చరించారు.సిబ్బంది హెల్‌మెట్లు దరిస్తున్నందుకు,స్టేషన్ పరిసర ప్రాంతాలు పచ్చదనంతో ఆహ్లాద కరంగ తీర్చిదిద్దినందుకు ఎస్ఐని ఎస్‌పి అభినందించారు.ఇసుక అక్రమ రవాణ,దొంగతనాలు అరికట్టాలని,స్టేషన్ పరిదిలో రౌడీషీటర్లు అనుమానాస్పద,పాత నేరస్తులపై ఇఘా పెంచాలని ఆదేశించారు.వాహన దారులు హెల్మెట్లు తప్పక ధరించేల అవగాహన పెంచాలని దానివల్ల మరణాలరేటు తగ్గి ప్రమాదాల నివారణకు దోహదపడుతుందన్నారు.బ్లాక్ స్పాట్లలో సైన్‌బోర్డులు ఏర్పాటుచేసి ప్రజలకు అవగాహన పెంచాలన్నారు.సిబ్బంది గ్రామాలను సందర్శించి ప్రజలతో మమేకమై ఆస్థి నేరాలు ,సైబర్ మోసాలు,ఇసుక అక్రమ రవాణ,రోడ్ ప్రమాదాలు,లైంగిక నేరాలువంటి నేరాలపై,చట్టాల గూర్చి, శిక్షలగూర్చి అవగాహన కల్పించాలన్నారు.సిబ్బంది యోగక్షేమాలు అడిగి తెలుసుకొని విధులు నిర్వ హించే సమయంలో నిబద్ధత పాటించాలని సూసించారు.ఆయన వెంట డివిజన్,సర్కిల్ పోలీసు అదికారులు పాల్గొన్నారు.

## వైసిపి నేతల గుడి బాట



**జలదంకి,సెప్టంబర్28,ప్రభాతవార్త:** జలదంకి వైసిపి నేతలు శనివారం గుడిబాట పట్టా రు. స్ధానిక ఆంజనేయస్వా మి,చెన్నకేశవస్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు.తిరు మల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని సిఎం చంద్రబాబునాయుడు అపవిత్రం చేశారంటు వైసిపి చీఫ్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఆపార్టీ మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి ఆద్వర్యంలో నేతలు ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి,ఎస్‌వి శేషారెడ్డి,గుమ్మలంపాటి సుబ్బారావు తదితర నేతలు పూజలు నిర్వహించారు.ఈసందర్భంగ మాలకొండారెడ్డి మాట్లాడుతు రాజకీయ కుట్రలో భాగంగా నేచంద్రబాబు నాయుడు,కూటమి నేతలు జగన్‌మోహన్‌రెడ్డిపై బురదజల్లారని ఆరోపించారు.కూటమి ప్రభుత్వం వందరోజుల పాలన వైఫల్యాలనుకప్పిపుచ్చుకునే నేపద్యంలో ఈఅసత్య ప్రచారమని దుయ్య బట్టారు.దీనిపై నిగ్గుతేల్చేందుకు సిబిఐ విచారణ చేయించాలని వారు డిమాండ్ చేశారు.

## రాజకీయ దురద్దేశ్యంతోనే తిరుపతి లడ్డూ ఆరోపణలు



**జలదంకి,సెప్టంబర్28,ప్రభాతవార్త:** రాజకీయ దురుద్దేశ్యంతోనే తిరుపతి లడ్డూ ప్రసాదంపై కూటమి నేతలు కుట్రపూరిత ఆరోపణలు చేస్తున్నారని జలదంకి మాజీ సర్పంచ్ వైసిపి నాయకురాలు తిప్పారెడ్డి ఇందిరమ్మ అన్నారు.వైసిపి అధినేత వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి పిలుపు మేరకుశినివారం స్ధానిక ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈసందర్భంగ ఆమె మాట్లాడుతు తిరుపతి లడ్డూ మహాప్రసాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన దుష్ప్రచారానికి పాప పరిహారంగ ఈప్రత్యేక పూజలన్నారు.చంద్రబాబు నాయుడుకి మంచి బుద్దులు ప్రసాదించాలని స్వామి వారిని వేడుకున్నట్లు ఆమె తెలిపారు.ఇప్పటికైన చంద్రబాబునాయుడు బుద్దిమార్చుకొని అందరికి క్షమాపణలుచెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ అనూరాధ, వాకా మాలకొండారెడ్డి,వాకా మహదేవరెడ్డి,కృష్ణారెడ్డి,ఒంగోలు రాఘవేం ద్ర,చేజర్ల ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకర జీవనానికి పోషకాహారం తప్పనిసరి



**జలదంకి,సెప్టంబర్28,ప్రభాతవార్త:** రాబోయే తరాలు ఆరోగ్యకర జీవనం సాగించాలంటే పోషకాహారం తప్పనిసరని వింజమూరు ఐసిడిఎస్ సిడిపిఒ పద్మజాకుమారి పేర్కొన్నారు.జలదంకి మండలం గట్టుపల్లి మైన్ అంగన్‌వాడి కేంద్రంలో శనివారం పోషకాహార మాసోత్సవాలు నిర్వ హించారు. ఆమె మాట్లాడుతు ఆకుకూరలు ,కూరగాయలు ఎక్కువగ తీసుకోవాలన్నారు.అతి తక్కువ ధరలకు అధిక పోషకాలున్న ఆహారం ఎలా తీసుకోవచ్చో సోదాహరణంగ వివరించారు.గర్భవతులు అంగన్‌వాడీలలో అందించే పౌష్టికాహారం తప్పక తీసుకోవాలని అన్నారు.చంటి బిడ్డలకు తల్లి పాలతోపాటు ఏడు నెలలనుంచి వివిద రకాల జావలు,కూరగాయలు,పండ్లతో చేసిన జావలు ఇవ్వాలన్నారు.విటమిన్ ఎలోపం వల్ల రేచీకటి వంటి వ్యాదులు సోకకుండ పాలు,పాల పదార్ధాలు ఆకు కూరలు,పసుపుపచ్చ కూరగాయలు క్యారెట్ గుమ్మడి వంటివి తీసుకోవాలని సూసించారు.పిల్లల గ్రోత్‌ను పరిశీలించా సంతృప్తి వ్యక్తం చేశారు. సూపర్‌వైజర్ కె రాజేశ్వరి,అంగన్‌వాడి వర్కర్ సునీతాకుమారి,తల్లులు,బిడ్డలు పాల్గొన్నారు.

## చిన్నారుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయాలి



**కోవూరు, సెప్టెంబరు 28 ప్రభాతవార్త** : అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యాభ్య సిస్తున్న చిన్నారుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేలా అంగన్‌వాడీ కార్యకర్తలు దృష్టి పెట్టాలని సీడీపీవో జ్యోతి అన్నారు. కోవూరులోని ప్రాజెక్టు కార్యాలయంలో శనివారం కోవూరు మండలంలోని అన్ని గ్రామాలకు సబం ధించిన అంగన్‌వాడీ కార్యకర్తలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త ప్రతి నెల 1వ తేది నుంచి 10లోగా ప్రతి చిన్నారి యొక్క ఎత్తు, బరువును తీసి ఒక ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాధిక, ప్రమీల, ప్రసన్న, సుమిత్ర, నాగభూషణమ్మ, రమణి, శకుంతల, పద్మావతి, తదితరులు ఉన్నారు.

## విష జ్వరాలతో అల్లాడుతున్న ఉదయగిరి

**ఉదయగిరి,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరి లోని పలు ప్రాంతాలలో విష జ్వరాలు వ్యాపించి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.సీజనల్ వ్యాధులైన అమ్మ తట్టు లాంటి వ్యాధులు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి స్థానికంగా పంచాయతీ కార్యలయ సిబ్బంది పరిశుభ్రత మీద దృష్టి మరల్చకపోవడం వర్షాకాలం కావడంతో కాలువలలో మరింత మురుగు చేరి వ్యాధులు తీవ్రత ఎక్కువ అయ్యే దానికి అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు.వైద్య శాఖ వెంటనే స్పందించి సర్వే నిర్వహించి సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు

## అబద్ధపు మాటలతో ప్రజలను మభ్యపెట్టవద్దు



**వరికుంటపాడు,సెప్టెంబర్ 28,ప్ర భా త వార్త :** అబద్ధపు మాటాలు,అసత్యపు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టవద్దు చంద్రబాబునాయుడు అంటూ వరికుంటపాడు మండల వైసీపీ నేతలు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని అంద్రావారిపల్లి రామాలయం నందు రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు,ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త రాజగోపాల్‌రెడ్డి సూచనల తో మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి లడ్డు పై చంద్రబాబు నాయుడు చేసిన దుష్ప్రచారానికి పాపపరిహారంగా రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో ప్రజలు వినకూడని పదాలు,చూడకూడని కొన్ని సంఘటనలు చూస్తూన్నారన్నారు.ప్రపంచంలోనే ఎక్కువ మంది దైవంగా కొలిచే కలియుగ వెంకటేశ్వరస్వామి ప్రసాదంపై ఆరోపణలు చేయడం దురదృష్టకరం అన్నారు. రాజకీయాల కోసం దేవదేవుడిని వాడుకోవడం ప్రపంచ,దేశ చరిత్రలో ఇదే తొలిసారి అని,రాజకీయాలు ఎంతకు దిగజారోయో ఈ సంఘటన ఉదాహరణ అని అన్నారు.తప్పు జరిగితే భాధ్యులపై చర్యలు తీసుకోకుండా ,మీడియాకు ముందుగానే లీకులు ఇచ్చి ప్రసాదంలో కల్తి జరిగిందని,తిరుమలను అప్రవిత్రం చేశారని మాట్లాడడం దుర్మార్గం అని అన్నారు.జగన్ మోహన్‌రెడ్డి,వైసిపి పై బురద చల్లడం సిగ్గుచేటు అన్నారు.మీ ప్రభుత్వం వచ్చి నాలుగునెలలు అవుతున్న తిరుమలలో తప్పు జరుగుతుంటే మీరు,మీ ప్రభుత్వం,మీ యంత్రాంగం ఏమి చేస్తుందని ప్రశ్నించారు.స్వయం ప్రతిపత్తి కలిగిన టిటిడి బోర్డులో నిర్ణయాలు ఎలా అమలు చేస్తారో తెలియదా ,మీ భాధ్యత లేదా,మీకు పరిపాలన చేతకాక జగన్‌మోహన్‌రెడ్డి పై నిందలు మోపుతున్నారన్నారు.జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇవి భయటకు వస్తే జగనన్నే భాధ్యత వహించేవారని,కాని మీ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే ఇవి భయటపడ్డాయని ఇందులో మీకు భాధ్యత లేదా అంటూ విమర్శించారు.ఏమి జరిగిందో ఆ వెంకటేశ్వరస్వామి తెలుసు అని అన్నారు.ఇప్పటికైన కుట్ర బుద్దులు మానుకొని ప్రజల మనోభావాలతో ఆడుకోవద్దని హితవు పలికారు.రాజకీయ అంశాలదో జగన్ మోహన్‌రెడ్డి ఢీ కొట్టాలని అంతే కాని కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీయవద్దన్నారు.ఈ కార్యక్రమములో నాయకులు జి.కొండారెడ్డిపల్లి సర్పంచ్ కుమ్మిత ప్రతాప్‌రెడ్డి,దాసరి యార్రా ఓబయ్య,రాయవరపు మధుసూధన్‌రావు,చెన్నరాయుడు,అంద్రా తేజారెడ్డి,అనంతరెడ్డి,గుండ్రాల విష్ణురెడ్డి,వేంపల్లినారాయ ణరాజు, ఆవులయ్య,గడ్డి నరేష్,జాజం వెంకటేశ్వర్లు,వెంకటరత్నం,అడుసుమల్లి సిసింద్రి,మాల కొండ్రరావు,మారంరెడ్డి శివారెడ్డి,ఎల్ఐసి నారాయణ,దారపునేని చంద్రశేఖర్,బోగ్యం యలమంద పాల్గొన్నారు.

## దుష్ప్రచారంలో రాష్ట్రంలో ఘనుడు చంద్రబాబు : మాజీ మంత్రి కాకాణి



**పొదలకూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి ప్రతిష్టను దిగజారుస్తూ గౌరవాన్ని తగ్గిస్తూ చంద్రబాబు అసత్య ప్రచారంతో హింధు మనోభావాలు దెబ్బతిన్నాయని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చంద్రబాబును ఘాటుగా విమర్శించారు. పొదలకూరు పట్టణంలోని శ్రీనివాసా లేఔట్‌లో వెలసిన వెంకటేశ్వర స్వామికి శనివారం కాకాణి గోవర్ధన్ రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లడ్డూలో కల్తీ నెయ్యి లేదంటూ సాక్షాత్తు టిటిడి ఇఓ శ్యామల రావే చెప్పాడని చంద్రబాబు చేసిన పాపానికి రాష్ట్రవ్యాప్తంగా జగన్మోహన్ రెడ్డి పిలుపుతో ప్రాయచ్చిత పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నామని కాకాణి తెలిపారు. వంద రోజుల పాలనలో ఏమీ చేయలేక ప్రజల నుండి పదవి విరుపుతో డైవర్షన్ రాజకీయాలకు తెరతీసాడని ఆయన అన్నారు. తండ్రి లాంటి మామనే వెన్నుపోటు పొడిచిన చరిత్ర గల చంద్రబాబు ఆయన రాజకీయ లబ్ధికోసం వెంకటేశ్వర స్వామిని కూడా రాజకీయాలకు లాగడం చంద్రబాబు నైజమని ఆయన ఘాటుగా విమర్శించారు. ఇప్పటికైనా తిరుమల లడ్డు విషయంలో వచ్చిన ఆరోపణలో నెయ్యిపై నిగ్గు తేల్చే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉండే సిబిఐ చేత గానీ, హైకోర్టు, సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిల చేత విచారణ చేయించి వాస్తవాలు బయట పెట్టాలని ప్రధానమంత్రిని డిమాండ్ చేస్తున్నామన్నారు. తిరుమల స్వామి వారిని దర్శించుకునేందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వస్తున్నారనే విషయంలో ఎయిర్‌పోర్టు దగ్గరనుండే పోలీసులను పెట్టి అనుమతి లేదంటూ జగన్మోహన్ రెడ్డి కలిసేందుకు వెళ్ళే వారికి అనుమతులు లేదని నోటీసులు ఇవ్వడం ఆపై తిరుమల స్వామి వారిని దర్శించుకోవాలంటే డిక్లరేషన్ తప్పనిసరని చంద్రబాబు మాట్లాడటం ఎంత దిగజారుడు రాజకీయాలో ఆంధ్రరాష్ట్ర ప్రజలకు అర్ధమవుతుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవాలంటే చంద్రబాబు లేక కూటమి నేతల అనుమతి కావాలా ఇది ఎక్కడి న్యాయం అంటూ కాకాణి నిలదీసారు. చంద్రబాబు నాయుడు నోటి నుండి వచ్చిన అసత్యాలకు, దుష్ప్రచారానికి ప్రాయశ్చిత్తంగా పూజలు నిర్వహించి చంద్రబాబుకు వక్ర బుద్ధి నుండి దృష్టి మార్చి మంచి బుద్ధి ప్రసాదించాలని వెంకటేశ్వర స్వామిని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వాకాటి శ్రీనివాసులు రెడ్డి, కోనం బ్రహ్మయ్య, రమణారెడ్డి, ఇతర నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొదలకూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో డాక్టర్ల సమావేశం



**పొదలకూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా పొదలకూరు పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో శనివారం డాక్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డిస్ట్రిక్ లెప్రసీ ఎయిడ్స్ అండ్ టీబీ ఆఫీసర్ ఎస్‌కె ఖాదర్ వలి హాజరైయ్యారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ వి. ప్రసాద్ నేతృత్వంలో ఈ సమా వేశం నిర్వహించారు. డాక్టర్లతో టిసి చికిత్స విధానం బిసిసి వ్యాక్సినేషన్ గురించి చర్చించారు. దీనితో పాటు డయేరియాకి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. అనంతరం టిబి యూనిట్, డిఎంసిను పరిశీలించి ల్యాబ్ టెక్నీషియన్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెంటర్ సిబ్బంది, టిబి నివారణ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర 2047 సాధన పై వ్యాస రచన పోటీలు



**పొదలకూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** స్వర్ణాంధ్ర 2047 సాధనకు సంబంధించిన పోటీలను పొదలకూరు డిఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సనత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు వ్యాసరచన, వక్తృత్వ, డిబేట్ అంశాలలో మండల స్థాయిలో పాల్గొని జిల్లా స్థాయికి విజేతలుగా ఎంపికయ్యారు. మండల విద్యాశాఖ అధికారిని కె. రేణుక గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ పోటీలను ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు ఏవి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వ్యాసరచన పోటీలలో డిఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి ఎన్. సిద్ధు వక్తృత్వ పోటీలలో శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని బి. మౌనిక, డిబేట్‌కి సంబంధించి జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం. సాయిదేవకి, డీఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బి. విశ్వేశ్వర్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణయతలుగా జె. వెంకటలక్ష్మి, షేక్ దౌలత్ బేగం, ఎన్. సుజాత, ఎం. అమ్మని, ఏ. బాలకృష్ణ, పలు పాఠశాలల గైడ్ టీచర్లు, సిఆర్ఎంటిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హి సేవా పరిశుభ్రత



**విడవలూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** మండల కేంద్రం వైన్ షాప్ ఆవరణంలో రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛతా హి సేవా పరిశుభ్రత కార్యక్రమం శనివారం నిర్వహిం చారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో పరిశుభ్రత చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కృష్ణ చైతన్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవణ్ కళ్యాణ్ ఆలోచనలతో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. మండలంతో పాటు గ్రామాలు కూడా పరిశుభ్రంగా ఉండాలని ఆలోచనలతో అక్టోబర్ రెండవ తేది వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. చెముకుల శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ దక్క భాస్కర్, పంచాయితీ కార్యదర్శిలు ఉదయ్ కుమార్, హరి ప్రసాద్, చెముకుల వేణు పాల్గొన్నారు.

## త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయండి



**వరికుంటపాడు,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త :** ప్రభుత్వం మంజూరైన కాలనీలను త్వరితగతిన పూర్తి చేయాలనీ టిడిపి మండల ప్రధానకార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్,ఎంపిడిఓ మల్లికార్జున లు అన్నారు. శనివారం మన ఇల్లు -మన గౌరవం కార్యక్ర మములో భాగంగా వరికుంటపాడు ,తిమ్మారెడ్డిపల్లి,రామాపు రం,గణేశ్వ రాపురం, రొంపిదొడ్ల,తూర్పు బోయమడుగుల, కాంచెరువు, వేంపాడు సచివాలయాలలో అవగాహన సదస్సులను నిర్వహించారు.ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన వారికి ప్రభుత్వం బ్యాంకు ద్వారా 2.5 లక్షల రూపాయలను లోన్ ఇస్తారని కాబట్టి లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ మల్లికార్జున అన్నారు.ఈ కార్యక్రమములో స్పెషల్ ఆఫీసర్ ఎస్‌డి.నాయబ్,టిడిపి నేతలు పొద మాధవ్‌రావు,అంద్రా నాగిరెడ్డి, సుంకర రాధాకృష్ణ,నల్లగొర్ల వెంగళరావు, లింగం మాలకొండయ్య,షేక్ పీరయ్య,తిమ్మారెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి బద్దిపూడి హరి,ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు సుధీర్ బాబు,ప్రద్యుమ్న,సందిప్,నాగబాలుడు తదితరులు పాల్గొన్నారు.

## రెయిన్‌బో స్కూల్‌లో 68వ ఎస్‌జిఎఫ్ పెన్సింగ్ క్రీడా ఎంపికలు



**బుచ్చి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని రెయిన్‌బో ఇంగ్లీషుమీడియం స్కూల్‌లో 68వ ఎస్‌జిఎఫ్ అండ్ 14 ఇయర్స్ ,17 ఇయర్స్ బాలబాలికల పెన్సింగ్ క్రీడాఎంపికలు జరిగాయి. ఈక్రీడా ఎంపిక లకు జిల్లాలోని నలుమూలల నుండిక్రీడాకారులు పాల్గో న్నారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన జిల్లా జట్టుకు ఎంపిక చేయడం జరిగింది .ఈకార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఇంత శ్రీదర్‌రెడ్డి,పాఠశాల కరస్పాండెంట్ చిట్టిబాబు ,కె మహేష్,పి మల్లికార్జునరావు,ఎం తిరుపాల్‌రెడ్డి, జి.రజిని, విలాసని,ఎస్ నాగలక్ష్మీ పాల్గొన్నారు. కోవూరు నియోజకర్గ కో ఆర్డినేటర్ భీమతాటి వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన పలువురికి సత్కారం



**కావలి రూరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో కావలి తుఫాన్‌నగర్‌లోని సంముక్త నృత్యక ళానిలయం నందు ఇటీవల కావలి పట్టణం లో ఎస్‌ఐలుగా పదోన్నతి పొందిన మనో హర్‌రెడ్డి, ఒట్టూరు శ్రీనివాలు, జానకి రామిరెడ్డి,యస్ శ్రీనివాసరావు, కావలి మున్సిపల్ న్యాయవిభాగ సలహాదారులుగా సంయుక్తసేవాసంస్థ సభ్యులు అడ్వకేట్ పివి శివప్రసాద్‌రెడ్డి, అఖిల భారత బ్రాహ్మణ సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా నియమితులైన సంస్థ సభ్యులు విశ్రాంత బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ యం చంద్రశేఖర్‌రెడ్డిలను మరియు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కావలి నూతన డిఎస్పీ పి శ్రీధర్‌లను శనివారం దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీధర్ మాట్లాడారు. ఇటీవల ఎస్‌ఐలు పదోన్నతులు పొందిన వారిని, ఇతర శాఖలలో పదోన్నతి పొందినవారిని సత్కరించడం చాలా సంతోషంగ ఉందని తెలియచేశారు. సంయుక్త సేవాసంస్థ చేస్తున్న సేవ లను అభినందించి సంస్థకు ఎల్లవేళలా నా సహాయసహకారాలు ఉంటాయని తెలియచేశారు. నాట్యగురువు గంగపట్నం లిఖితను సత్కరించి అశీస్సులు తెలియచేశారు. రోహిణి ఆక్వానీడ్స్ అధినేత, ప్రముఖ వ్యాపా రవేత్త వేలూరు జయచంద్రనాయుడు మాట్లాడారు. వివిధ శాఖలలో పదోన్నతి పొందినవారికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఇలాంటి పదోన్నతులు మరెన్నో పొందాలని ఎంతోమందికి మీ జీవితం ఆదర్శప్రాయం కావాలని తెలియచేశారు. సంయుక్తసేవసంస్థ సభ్యులు బుర్లా రఘుకుమార్‌రెడ్డి ఆత్మకూరి కల్లయ్య, యంవియన్ ప్రసాదరావు, షేక్.ఖాదర్‌బాష, గంధం ప్రసన్నాంజనేయులు, సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర పాల్గొన్నారు.

## మన్నెమాల సుకుమార్‌రెడ్డి చేసిన అవమానాలు, బెదిరింపులవల్లే తన భర్త చనిపోయాడు

### న్యాయంకోసం వెళితే అవమానం పాలయ్యాం బాధితురాలు కత్తుల వనజ




**కావలి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** న్యాయంకోసం వెళితే కావలి మాజీ ఎయంసి ఛైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి చేసిన అవమానాలు, బెదిరింపుల వల్ల తన భర్త చనిపోయాడని, కుటుంబం రోడ్డున పడిందని బాధితురాలు కత్తుల వనజ ఆవేదన వ్యక్తం చేశారు. బంగారం పేరుతో కోటియాభైలక్షలు రూపాయలు మోస గించినట్లు దేవరకొండ సుధీర్‌నుంచి డబ్బులు ఇప్పించాలని మన్నెమాలను వేడుకోవడం జరిగిందన్నారు. ఫలితంగా మన్నెమాల సుకుమార్‌రెడ్డి తన పట్ల ప్రవర్తించిన తీరుకు, వికలాంగుడైన తన భర్తను అవమానించడంతో గుండెపోటుతో మృతిచెందాడని ఆమె వాపోయారు. కావలి పట్టణం రైల్వేరోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. తనకు అన్యాయం జరిగిందని మీరైనా ఆదుకోవాలని జనవాణి కార్యక్రమంలో గతనెల 28వ తేది డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ దగ్గరకు వెళ్లి మొరపెట్టుకోవడం జరిగిందన్నారు. డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ ఆదేశాలతో కావలి జనసేనపార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి అళహరి సుధాకర్‌ను, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డిలను కలిసి జరిగిన అన్యాయాన్ని తెలియచేయమనడంతో విజయవాడనుంచి కావలికి వచ్చానని ఆమె తెలిపారు. జనసేనపార్టీ నేత అళహరి సుధాకర్, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డిలను కలిసి మోసపోయిన వైనం, తన కుటుంబానికి జరిగిన అన్యాయంపై వారికి తెలియచేయడం జరిగిందన్నారు. బంగారం తక్కువరేటుకు ఇప్పిస్తానని కావలికి చెందిన దేవరకొండ సుధీర్, అలియాస్ అజయ్‌కుమార్‌కు కోటియాభైలక్షల రూపాయలు ఇచ్చి మోసపోయామన్నారు. 2012వ సంవత్సరంలో విజయవాడలో గౌరిశంకర్ జ్యువెల్లరి పేరుతో బంగారు వ్యాపారం చేస్తున్న మమ్మల్ని తక్కువ రేటుకు బంగారం ఇప్పిస్తానని కోటియాభైలక్షలు కావలికి చెందిన దేవరకొండ సుధీర్ తీసుకుని బంగారం ఇవ్వకుండా మోసగించారన్నారు. విజయవాడ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసునమోదు చేసి ఎఫ్ఐఆర్ చేశారన్నారు. ఎన్నిసార్లు కావలికి వచ్చి డబ్బులు అడిగినా ఇవ్వకపోవడంతో అప్పటి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని 2017లో ఆశ్రయించడం జరిగిందన్నారు. ఆయన ఈ కేసుకు సంబంధించి వైసిపి సీనియర్ నాయకుడు, ఎయంసి మాజీ ఛైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డికి అప్పగించారన్నారు. అనంతరం ఆయన కావలి డిఎస్పి కార్యాలయానికి మమ్మల్ని తీసుకువెళ్లారన్నారు. తనను, తన భర్తను కార్యాలయం బైట ఉంచి మన్నెమాల డిఎస్పి ఆఫీసులోకి వెళ్లి వచ్చారన్నారు. వెంటనే అసభ్య పదజాలాలతో దూషించి మన్నెమాల అవమానపర్చారన్నారు. వికలాంగుడైన తన భర్తను అనరాని మాటలతో దుర్భాషలాడి, తన పట్ల అసభ్యంగా ప్రవర్తించారని కత్తుల వనజ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తాము తిరిగి విజయవాడకు వెళుతుండగా మా కారు వెనుక ఆయన మనుషులతో వచ్చి బెదిరించారన్నారు. మరోసారి కావలికి వస్తే చంపేస్తామని మన్నెమాల హెచ్చరించారన్నారు. మన్నెమాల సుకుమార్‌రెడ్డి చేసిన అవమానాలకు తన భర్త రాజారమేష్ మనోవేదనతో హార్ట్‌ఎటాక్‌తో చనిపోయారన్నారు. తమ కుటుంబం రోడ్డునపడిందన్నారు. ఇక వైసిపి పాలనలో తమకు న్యాయం జరగదని మౌనంగా రోదిస్తూ విజయవాడలో ఉన్నామన్నారు. కూటమి ప్రభుత్వం రావడంతో విజయవాడలోని జనసేన పార్టి కార్యాలయంలో జనవాణి కార్యక్రమంలో జరిగిని అన్యాయాన్ని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్‌కు తెలియచేశామన్నారు. ఆయన ఆదేశాలతో కావలి డిఎస్పికి ఫిర్యాదు చేసి మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించడం జరిగిందన్నారు. దేవరకొండ సుధీర్‌కు, మన్నెమాల సుకుమార్‌రెడ్డికి ఉన్న సంబంధం ఏమిటో తెలియడం లేదన్నారు. తనకు డబ్బులు రాకపోవడానికి కారణం మన్నెమాల సుకుమార్‌రెడ్డి అని ఆమె తెలిపారు. తన భర్త చావుకు కూడా ఆయనే బాధ్యుడన్నారు. శనివారం కావలి డిఎస్పిని కలిసేందుకు వెళ్లగా ఆఫీసులో లేరని చెప్పారన్నారు. మరల కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వంపై తమకు ఎంతో నమ్మకముందన్నారు. ఉన్నతాధికారులు తన కేసును పరిశీలించి తన కుటుంబానికి న్యాయం చేయాలని ఆమె కోరారు. ఆమె కుటుంబ సభ్యులు వెంకటేష్ పాల్గొన్నారు.

## కావలి ఆర్డీఓ వికె శీనానాయక్‌ను అమరావతికి

### కావలికి నూతన ఆర్డీఓగా యం సన్ని వంశీకృష్ణ



**కావలి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** కావలి ఆర్డీఓ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ వికె శీనానాయక్‌ను బదిలీ చేశారు. ఆయన అమరావతిలోని ప్రభుత్వానికి రిపోర్ట్ చేసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. శీనానాయక్ కావలి ఆర్డీఓగా మూడు సంవత్సరాల రెండునెలలుపైబడి బాధ్యతలు నిర్వర్తించారు.ఆయనకు ఎటువంటి పోస్టింగ్ ఇవ్వకుండా అమరావతిలో రిపోర్ట్ చేసుకోమనడం పట్ల రెవి న్యూ వర్గాల్లో చర్చనీయాంశమైంది. కావలి నూతన ఆర్డీఓగా యం సన్ని వంశీక్రిష్ణను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. కదిరిలో ఆర్డీఓగా పనిచేస్తున్న ఆయనను కావలికి బదిలీ చేశారు.

## కావలి సబ్ రిజిస్ట్రార్ సుమలత రెడ్డికి పుష్పగుచ్ఛం అందచేసిన కేతిరెడ్డి



**కావలి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** కావలి సబ్‌రిజిస్ట్రార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుమలత రెడ్డిని కావలి ప్రముఖ బిల్డర్‌కేతిరెడ్డి బాలక్రిష్ణారెడ్డి కలిసి పుష్పగుచ్ఛంతోపాటు స్వీట్ ప్యాకెట్ అందచేసి అభినందనలు తెలిపారు. కావలి సబ్ రిజిస్ట్రార్‌గా మంచిపేరు తెచ్చుకోవాలని ఆయన కోరారు

## శ్రీసత్యసాయి నేషనల్ క్రికెట్‌లీగ్ యూనిటీ కప్‌విజేతగా జెనెక్స్ కళాశాల జట్టు



**నెల్లూరు,సెప్టెంబరు28 ప్రభాతవార్త-విద్య** పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి సేవా సంస్థ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న నేషనల్ క్రికెట్ పోటీల్లో భాగంగా జిల్లాస్థాయి పోటీల్లో బుజబుజనెలూరులోని క్రికెట్ స్టేడియంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యలో నిర్వహించిన పోటీల్లో నగరంలోని స్థానిక హరనాధపురంలోని జెనెక్స్ విజన్‌డిగ్రీ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా జెనెక్స్ విజన్ విద్యాసంస్థల ఛైర్మన్ ఎన్.వెంగళరెడ్డి,డైరెక్టర్ పి.కొండల రావులు మాట్లాడుతు ఎటువంటి లాభాపేక్ష లేకుండా విద్యార్థులకు ఇటువంటి పోటీలను నిర్వహించేందుకు ముందుకు వచ్చిన శ్రీసత్యసాయి సేవా సంస్థ ప్రతినిధులను అభినందనీయులని కొనియాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి పోటీలు ఉపకరిస్తాయన్నారు. క్రీడల్లో చురుగ్గా పాల్గొనే వారు అన్నీ రంగాల్లో రాణిస్తారని, విద్యార్థులు పట్టుదల, నిరంతర సాధన, దృఢ సంకల్పం, ఏకాగ్రత ,క్రమ శిక్షణతో ఉంటే జీవితంలో ఉన్నత శికరాలకు చేరుకుంటారని తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో తమ విద్యా సంస్థలు విజయకేతనం ఎగురవేయటం సంతోషంగా ఉందన్నారు. విద్యతోపాటూ అన్నీ రంగాల్లో తమ విద్యార్థులను ఉత్తమంగా నిలిచేలా చేయటమే తమ అభిమతమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్దిదారులు మరింత వేగవంతం చేసి నిర్మాణాలు సకాలంలో పూర్తయ్యేలా లబ్దిదారులు సహకరించాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం గృహ నిర్మాణ లబ్దిదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి లబ్దిదారుడు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని మార్చి 31వ తేది లోగా నిర్మాణాలు పూర్తయ్యేలా సహకరించాలన్నారు. సర్పంచ్‌యాకసిరి విజయ గృహ నిర్మాణ ఏఈ మాధవయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## తిరుమల పవిత్రతను మంట కలిపిన ముఖ్యమంత్రి



**కోవూరు, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** ప్రపంచ దేశాల్లో సైతం అత్యంత భక్తితో పూజించే తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు విషయంలో ముఖ్యమంత్రి రాజకీయాలు చేయడం మంచి పద్దతి కాదని మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని లక్ష్మీనగర్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరమ పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు విషయంలో ముఖ్యమంత్రి చేసిన ప్రకటన హిందువుల మనోభావాలను పూర్తిగా దెబ్బతీసిందన్నారు. కేవలం రాజకీయ లబ్దికోసమే చంద్రబాబు నాయుడు ఈ నాటకాలు ఆడుతున్నారు తప్ప వేరే ఏమీ లేదన్నారు. ఈ లడ్డు వ్యవహారంలో ప్రధానమంత్రి మోడీ జోక్యం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. లడ్డు విషయంలో చంద్రబాబు నాయుడు డ్రామాలు ఆడడం, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ వేషాలు వేయడం ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉందని, ఈ విషయంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జోక్యం చేసుకుని ప్రధానమంత్రి మోడీ దగ్గరకు వెళ్లి ఈ లడ్డు వ్యవహారం విషయంలో సుప్రీంకోర్టు సిటింగ్ జడ్జితో గానీ, సీబీఐతో గానీ విచారణ చేయించేలా దృష్టి పెడితే ప్రజలు కూడా పవన్‌కళ్యాణ్‌ను మరింతగా అభిమానిస్తారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని దెబ్బ తీసేందుకే ఇటువంటి కుటిల పన్నాగాలను చంద్రబాబు నాయుడు చేస్తున్నారన్నారు. అయితే ప్రజలు వాటిని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సూపర్ సిక్స్‌తో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు నేటికీ ఒక్క పథకం కూడా అమలు చేయక ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. ఒక వైపు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటున్నా వాటిపై దృష్టి పెట్టిన దాఖలాలు లేవన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రజానీకం ఈవీఎం ద్వారా ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు గురించి కథలు కథలుగా చెప్పుకుంటున్నారన్నారు. ఇటువంటి ముఖ్యమంత్రికి రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరుగు పరచేందుకు ప్రతి నెల ఏదొక నాటకాన్ని తెరపైకి తీసుకువస్తున్నారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టతను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ లడ్డు వ్యవహారం విషయంలో ప్రధానమంత్రి మోడీ జోక్యం చేసుకుంటేనే ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన డ్రామాలు, మోసాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నిరంజన్‌బాబురెడ్డి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ రాధాకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, పడుగుపాడు సొసైటీ మాజీ ఛైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ సుబ్బారెడ్డి, ఆంధ్రప్రదేశ్ పశు గణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ విజయకుమార్, మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ వీరి చలపతిరావు, పార్టీ నాయకులు గాజుల మల్లికార్జునరావు, వంసతకుమార్‌రెడ్డి, వీరారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, శివకుమార్‌రెడ్డి, విజయసేనారెడ్డి, చిరంజీవి, రవికుమార్, అచ్యుత్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, జగదీష్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు.

## కృత్రిమ ఆకర్షణలకు లొంగిపోవద్దు




**కోవూరు, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థులు సోషల్ మీడియా ,నేటి ఆధునిక సినిమాలు సృష్టిస్తున్న కృత్రిమ ఆకర్షణలకు లొంగి పోకుండా ఏకాగ్రతతో తమ భవిష్యత్తును చక్కగా నిర్మించుకోవాలని రూరల్ డీఎస్పీ జి. శ్రీనివాసరావు అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఫ్రెశ్రీషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని నిర్మించుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. గురువులను గౌరవించి కుటుంబ సాంప్రదాయాలు , విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన యువతకు సూచించారు. ముఖ్యంగా జిల్లాలో ఇటీవల కాలంలో యువతీ యువకుల మిస్సింగ్ కేసులు ఎక్కువగా ఉన్నాయన్నారు. తల్లిదండ్రులు , అధ్యాపకులు , కళాశాల యాజమాన్యం విద్యార్థుల కదలికలపై నిరంతరం దృష్టి పెట్టాలన్నారు. అవసరమైతే అటువంటి వారికి కౌన్సిలింగ్ ద్వారా మార్గదర్శకం చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అదేవిధంగా సముద్ర తీర ప్రాంతాలకు వెళ్లిన సమయంలో అనేకమంది యువత మృత్యువాత పడుతున్నారన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు కూడా తమ బిడ్డల భవిష్యత్తుపై దృష్టి పెట్టాలన్నారు. కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో జరిగే ఇటువంటి సమావేశాలకు గతంలో ఈ కళాశాలలో చదివి పెద్ద స్థానంలో ఉన్న పూర్వ విద్యార్థులను ఆహ్వానించడం వంటి మంచి సాంప్రదాయాన్ని కొనసాగిస్తూనే ఉన్నామన్నారు. విద్యార్థులు కూడా భవిష్యత్ కార్యాచరణ పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గూగుల్ సాంకేతికతను సద్వినియోగం చేసుకుని తమ సాంకేతిక పరిధిని మరింత పెంచుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు, కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు సభను అలరింపజేశాయి. కళాశాల సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

## అన్ని మతాలను సమానంగా గౌరవించే పార్టీ వైసీపీ పార్టీ



**ఉదయగిరి,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని స్థానిక శివాలయంలో జడ్పిటిసి సభ్యులు మోడీ రామాంజనేయులు వైసీపీ మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ నాయకులు అభిమానులు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలె ముందుగా శివాలయం చేరుకున్న వారు పూజారి చేత అర్చన చేయించి అనంతరం టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు.విలేకరుల సమావేశం నిర్వహించిన నాయకులు జడ్పిటిసి సభ్యులు మోడీ రామాంజనేయులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గవర్నమెంట్ వచ్చిన తర్వాత పాలన అస్తవ్యస్తంగా మారిందని ప్రజల్లో దృష్టి మరల్చటానికి అబద్దపు మాటలతో తమ పచ్చ మీడియాను ఉపయోగించుకొని ప్రజలను పక్క దోవ పట్టే కార్యక్రమాన్ని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు.విజయవాడ పరివాహక ప్రాంతాలలో వరదల కారణంగా ప్రజల జీవనం అస్తవ్యస్తమైనప్పుడు వారిని పట్టించుకున్న పాపాన టిడిపి ప్రభుత్వం చెయ్యలేదని ప్రజల నుండి పూర్తిస్థాయిలో వ్యతిరేకత రావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండ్ పార్టీ ఏం చేయాలో తోచని పరిస్థితుల్లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద అబద్దపు నిందలు వేసి ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు.మా నాయకుడు మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించామని కుల మతాలకు అతీతంగా అందరం కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వైసీపీ పార్టీలో కులమతాల తారత్యం లేదని అలా ఎప్పుడూ జరగదని అన్నారు.కూలాల పేరుతో ప్రజల మద్య లేనిపోని అపోహలు సృష్టించి ప్రజలకు ఇస్తామన్న అమ్మకు వందనం మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి పథకాలను ఇంతవరకు ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడుస్తున్న వాటి ఊసే లేదని ఎద్దేవా చేశారు.మండల కన్వీనర్ సీఎం ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ సనాతన ధర్మం గురించి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దొంగ దీక్షలు చేస్తున్నారని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్న విషయం తెలుసుకోవాలని అన్నారు.దేవుని మాల ధరించిన ఎవరైనా కూడా చెప్పులు ధరించారని అంత చిన్న విషయం తెలియని పవన్ కళ్యాణ్ కూడా అతి పవిత్రమైన తిరుపతి దేవస్థానాన్ని రాజకీయాలకు వాడుకోవడం సిగ్గుచేటని అన్నారు.తిరుమల తిరుపతి లడ్డు ప్రసాద విషయంలో జరిగిన అపోహలకు వెజిటెబల్ ఫ్యాట్ గా వచ్చిన ఆనవాళ్లు ఉన్నాయని ఈవో చెప్పిన సందర్భంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఎనిమల్ ఫ్యాట్ గా పచ్చ మీడియా ద్వారా ప్రచారం చేయించి అప్పటికప్పుడు మాట మార్చారని తెలిపారు.తిరుమల దేవస్థానంలో జరిగిన ఈ విషయం మీద దుర్గమ్మ గుడి మెట్లు కడుగుతూ ఉపముఖ్యమంత్రి ఫోటోలకు ఫోజు ఇవ్వడం తన అనుచర గణం ఈ మధ్య చేస్తున్న అక్రమాలను వారి మీద వస్తున్న ఆరోపణలను కప్పిపుచ్చటానికేనని తమ పార్టీ సభ్యులు వివిధ రకాల కేసులలో ఉంటున్నారన్న విషయం ప్రజలు గమనించకూడదని దొంగ దీక్షలు చేస్తున్నారని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో కులమతాలకు అతీతంగా జనరంజిక పాలన జరిగిందని ప్రజలందరూ సుఖ సంతోషాలతో కలిసిమెలిసి ఉన్నారని కానీ టిడిపి కూటమి ప్రభుత్వంలో రోజుకొక హత్యలు అత్యాచారాలు జరుగుతుంటే పాలన తప్పొప్పులను సరిదిద్దుకోవాల్సిందే పోయి మాజీ ముఖ్యమంత్రి మీద నిందలు వేస్తే చూస్తు ఊరుకోమని హెచ్చరించారు.టిడిపి కూటమి ప్రభుత్వానికి అస్సాంలో మహిళల మీద జరిగిన అఘాయిత్యాలు కనిపించలేదా అప్పటి మీ భక్తి దీక్షలు ఏమయ్యాయని ప్రజలను రెచ్చగొట్టే విధానాలు మానుకొని ఎన్నికల అప్పుడు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే విధంగా ప్రభుత్వం పాలన సాగిస్తే మంచిదని అన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శ్రీనివాసులు రెడ్డి వీరారెడ్డి వెంగల్ రెడ్డి ఎస్ దాని ఎంపీటీసీ సభ్యులు గొల్లపల్లి తిరుపతి ముర్తుజా జెబి అక్కుల్ రెడ్డి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి : పోర్ట్ సిఈఓ జగదీష్ పటేల్




**ముత్తుకూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆదాని కృష్ణపట్నం పోర్ట్ సిఈవో జగదీష్ పటేల్ తెలిపారు. శనివారం కృష్ణపట్నం పోర్టులో నిర్వహించిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సూచన మేరకు దేశం మొత్తం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత్ హి సేవ కార్యక్రమాన్ని పోర్టులో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించుకొని మొక్కలు పెంపకం చేపట్టి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ పరిసరాల్లో క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచుకోవాలని సూచించారు. పోర్టులో ఇప్పటికే పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంపకంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేకంగా ఒక విభాగం పనిచేస్తుందని వివరించారు. స్వచ్ఛత్ హి సేవా కార్యక్రమంలో భాగంగా పోర్టులో పలు ప్రాంతాల్లో వ్యర్థాలు తొలగించి ఆయా ప్రాంతాల్లో ఆదాని కృష్ణపట్నం పోర్ట్ సిఈఓ జగదీష్ పటేల్, సిఓఓ రాజన్ బాబు మొక్కలు నాటారు. అనంతరం పర్యావరణాన్ని కాపాడుకోవాలంటూ ఉద్యోగులు పోర్టులో ర్యాలీ నిర్వహించారు. ఈహెచ్ఎస్ మేనేజర్ బోల్లా శ్రీను, వెంకటేష్, భాస్కరన్, మృత్యుంజయ రామ్, గంగా సతీష్,కె. రాంబాబు,ఎం.శ్రీనివాస్‌రావు,వివిధవిభాగాలు హెచ్ఓడిలు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## హిందువుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడొద్దు



**ముత్తుకూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** హిందువుల మనోభావాలు దెబ్బతినేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతున్నారని వైసిపి నాయకులు నెల్లూరు శివప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని కప్పలదరువు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి ఆదేశాల మేరకు వైసిపి ముత్తుకూరు మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి సూచనల మేరకు ప్రత్యేక పూజలు నిర్వహించామని అన్నారు. శ్రీ వారి లడ్డు వ్యవహారం పై సిబిఐ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పైన దుష్ప్రచారం చేస్తున్నారని దానిని టిడిపి నాయకులు విడనాడాలన్నారు. హైకోర్టు, సిట్టింగ్ జడ్జిలతో గానీ, సిబిఐ పూర్తి విచారణ చేసి లడ్డు విషయంలో వాస్తవాలు తెలుస్తాయని ఆయన అన్నారు. ఎంపిపి గంధవరం సుగుణ, జడ్పి టిసి బందుల వెంకటరమణయ్య, కట్టా సుబ్రమణ్యం, అగ్ని, గంధవరం సూరి, బషీర్, సర్పంచ్ పల్లికొండ ప్రతాప్, ఎంపిటిసి శివ, కట్టపు రఘు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ పరిశీలించిన యస్.పి.జి.కృష్ణకాంత్



**వరికుంటపాడు,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త :** వరికుంటపాడు మండల పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ శనివారం పరిశీలించారు.సాధారణ పరిశీలనలో భాగంగా ఆయన స్టేషన్ కు వచ్చి మండలంలోని పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.శాంతి భద్రతలను పరిరక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమములో ఎస్బీ డిఎస్పీ శ్రీనివాసరావు ,ఉదయగిరి సిఐ వెంకట్రావు,ఎస్సై రఘునాథ్ పాల్గొన్నారు.

## టిటిడి ప్రతిష్టను దిగజారుస్తున్న టిడిపి



**వింజమూరు, సెప్టెంబర్28ప్రభాతవార్త:** దేవ దేవుడు , కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్టను తెలుగు దేశంపార్టీ నాయకులు ఉద్దేశపూర్వకమైన ఆరోపణలతో ఆలయ ప్రతిష్టను దిగజారుస్తున్నారని వైసిపి నాయకులు పేర్కొన్నారు. శనివారం వింజమూరులోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, మాజీ కన్వీనర్ పల్లాల కొండారెడ్డి, మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డిలు మాట్లాడుతూ తిరుమల లడ్డు వ్యవహారంలో తెదేపా నేతలు , టిటిడి అధికారులు భిన్న స్థాయిలో ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు తిరుమలకు వస్తుంటే కూటమి ప్రభుత్వం హిందువని డిక్లరేషన్ ఇవ్వాలని కోరిందని , జగన్ పర్యటనను అడ్డుకుంటామని వారి అనుకూల మీడియాలో ప్రచారం చేయడం దారుణమన్నారు. నిజనిజాలు దేశ ప్రజలకు తెలిసేందుకు జగన్మోహన్‌రెడ్డి తిరుమలకు వస్తుంటే ఇలా అడ్డుపడడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పదవీకాలంలో స్వామివారి బ్రహ్మోత్సవాలకు క్రమంతప్పకుండా వెళ్ళి స్వామివారికి పట్టువ స్త్రాలు సమర్పించినప్పుడు ఇప్పటి నేతలకు డిక్లరేషన్ గుర్తురాలేదా అంటూ దుయ్యబట్టారు. 100రోజుల పాలన అధ్వాన్నంగా ఉండడంతో ప్రజల మనసులను పక్కకు మరల్చేందుకు ఇలాంటి అసత్యమైన లడ్డు కల్తీ విషయాన్ని ప్రచారం చేస్తున్నారన్నారు. ఇకనైనా స్వామివారి దగ్గర రాజకీయం చేయడం మంచిది కాదని హితవు పలికారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, పల్లాల ప్రసాద్‌రెడ్డి, అంకినపల్లి నర్సింహారెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, రొడ్డా కొండయ్య ,బుక్కాపురం సర్పంచ్ షేక్ రసూల్, ఉపసర్పంచ్ కాటంరమణారెడ్డి, మల్లిఖార్జున , చీమల హాజరత్‌రెడ్డి , ఎం.కృష్ణారెడ్డి, వి.రమణారెడ్డి, కర్నాటి రామిరెడ్డి, నీలం సంజీవరెడ్డి, ఆనంగి శ్రీనివాసులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## 3నుండి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు



**నెలూ ్లరు,సెప్టెంబరు28 ప్రభాతవార్త-విద్య** అక్టోబరు మూడవతేదీ నుండి 13వ వరకు స్టోన్‌హౌ స్‌పేట లో వెలసియున్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్దానంలో శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలను వైభవోపేతంగా నిర్వహించను న్నామని ఆలయ ఛైర్మన్ కోట గురుబ్రహ్మం తెలిపారు. శనివారం నగరంలోని స్దానిక అమ్మవారి ఆలయంలో పాలక మండలి సభ్యుల ఆద్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా అమ్మవారికి ప్రతి రోజూ శ్రీసూక్త అభిషేకము, అష్టోత్తర సహస్ర నామార్చన,త్రిశతి, దేవీ ఖడ్గమా సప్తశతి పారాయణ పూజలు నిర్వహించటం జరుగుతుందన్నారు. అలాగే సాయంత్రం 6 గంటలనుండి పూలంగిసేవ అలంకారం, ఉత్సవమూర్తులను ప్రతి రోజు వేరువేరు నవదుర్గా అలంకారాలను గావించనున్నానమన్నారు. అదేవిదంగా వివిధ ప్రాంతాల నుండి ఆహ్వానించిన కళాకారులచే విశేష సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టనున్నామన్నారు.కన్నుల పండుగలా నిర్వహించ తలపెట్టిన ఈ ఉత్సవాల్లో అందరూ పాల్గొని అమ్మవారిని దర్శించి,తీర్ధ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.3వతేదీ కలశస్దాపన రోజు పినాకిని నదీతీరం నుండి 1008 మంది మహిలతో కలశాలతో నగరోత్సవంగా బయలుదేని అమ్మవారి ఆలయానికి చేరుకోవటం జరుగుతుందని ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్న మహిళలకు అమ్మవారి వెంటి కాయిన్ బహూకరించటం జరుగుతుందన్నారు.9వ తేదీ సరస్వతి అలంకారం రోజు ప్రధాన అర్చకులు శివయ్య స్వామిచే బీజాక్షరాలు రాయించనున్నామ న్నా రు.12న నగరోత్సవాల్లో విశేషమైన వేషదారణలతో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.13న నగర వీధుల్లో ఉరేగింపు చేపడతామన్నారు. ఆలయ గౌరవాధ్యక్షులు కొండా ప్రవీణ్ శంకర్, ఆర్యవైశ్య మహాస భరాష్ట్ర నాయకులు సేగు షణ్ముగరావు లు మాట్లాడుతు ఉత్సవాల్లో బాగంగా 3వ తేదీ ఉదయం 6గంటలకు కళశస్దాపన, ప్రాణప్రతిష్ఠ, కళాన్యాసములు, పినాకిని నదీ తీర్ధం తీసుకు రావటం కార్యక్రమాలు ఉంటాయ న్నారు.సాయంత్రం ఆరుగంటలకు అమ్మవారికి శ్రీ భవాని అలంకారము, మూలవర్లకు కుబేర కుంకుమ అలం కారాలు గావిచంనున్నామన్నారు. 4వతేదీ ఉదయం శ్రీబాల త్రిపుర సుందరి అలంకారం, సాయంత్రం మూలవర్లకు చందల అలంకారం, 5వతేదీ శ్రీ అన్నపూర్ణ అలంకారం, మూలవర్లకు స్వీట్స్‌తో లంకారం చేయనున్నామని తెలిపారు. 6వ తేదీ ఉదయం శ్రీరాజరాజేశ్వరి అలంకారంలో అమ్మవారు భక్తులుక దర్శనం ఇవ్వనున్నారని పేర్కొన్నారు. 7వ తేదీ శ్రీ గాయత్రి అలంకారం, 8వ తేదీ శ్రీ ధనలక్ష్మీ అలంకారం, 9వ తేదీ సరస్వతి అలంకారం, 10వ తేదీ శ్రీ దుర్గాదేవీ అలంకారం, దుర్గాష్టమి, కుంబం పోయు కార్యక్రమాలు ఉంటాయన్నారు. 11వ తేదీ మహార్నవమి, 12వ తేదీ విజయదశమి శమీపూజ, సాయంత్రం మూలవర్లకు పూలంగి సేవ 7 గంటలకు నగరోత్సవములు, 13వతేదీ ఉదయం 10 గంటలకు వసంతోత్సవం , సాయంత్రం 6 గంటలకు దర్బారు అలంకారం తో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ఆలయ నూతన పాలక మండలి ఏర్పడి రెండు నెలలు పూర్తి కావస్తున్నా పాత కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఉండే అమ్మవారి అలంకరణ నగలు తదితరులు వారు తమకు ఇంకా అదించలేదని, ఉత్సవాల నేపధ్యంలో ఆయా నగలను తమకు అందించాలన్నారు. లేకుంటే జరిగే పరిణామాలకు వారే బాధ్యత వహిచాల్సి ఉంటుందని హెచ్చ రించారు. ఆలయ అబివృద్ధికి నిధులుసమకూర్చిన వారికి ప్రత్యేక దర్శన అవకాశం కల్పించామన్నారు. అంద రూ అమ్మవారిని దిర్శించి తరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఆలయ గౌరవ సలహాదారులు ఎంపీ ఆంజనేయులు, కార్యదరి ్శ చిరంజీవి, కోశాదికారి జనార్ధన్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేషన్ లో పలువురు ఉద్యోగులు బాధ్యత స్వీకరణ

**నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో ఈ.ఈ.గా షేక్ రహంత జానీ,డి.ఈ.ఈ.లు గా బి.వి రఘురాం,రామ్మోహన్ రావు,టౌన్ ప్లానింగ్ సర్వాయర్ గా కామేశ్వరరావు లు నూతనంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ మేరకు కమిషనర్ సూర్యతేజ ను శనివారం క్యాంపు కార్యాలయంలో కలుసుకుని జాయినింగ్ రిపోర్ట్ ను కమిషనర్ కు అందజేసారు.